## ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం



మంత్రి సత్యవతి రాథోడ్

16లో..



వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 2, అక్టోబర్, 2022 16 పేజీలు

## దేశంలోనే తెలంగాణ

# అగ్రగామి

- త్వరలోనే 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వైద్య రంగానికి పెద్దపీట
- ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో ముందంజ



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ

తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని, అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలతో ప్రజల సహకారంతో ముందుకు వెళుతున్నామని ముఖ్యంగా విద్య, వైద్య రంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు అన్నారు. శనివారం వరంగల్ సమీపంలోని ప్రతిమ రిలీఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ క్యాన్సర్ ఆసుపత్రిని, వైద్యకళాశాలను సీఎం కేసిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఉద్యమం ప్రారంభించినప్పుడు పుట్టిన పిల్లలకు ఇప్పుడు తెలంగాణలో ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు.



2 లో..

## సీఎం పర్యటనలో అపశృతి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా సీఎం కేసీఆర్ పర్యటనలో అపశృతి చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి కాన్వాయ్ నుంచి ఓ సెక్యూరిటి మహిళా కానిస్టేబుల్ జారిపడిపోయింది.

## గిరిజనుల బాంధవుడు కేసిఆర్

- ఎస్టీల సమగ్రాభివృద్ధికి రూ.75,450 కోట్లు
- ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్
- ఎస్టీల సమాగ్రాభివృద్ధికి రూ.75,450 కోట్లు
- గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్





## డ్రామాలు చేస్తున్నారా

### వీఆర్‌ఏ సంఘ నేతలపై విరుచుకుపడ్డ కేసిఆర్

### వినతిపత్రం ఇవ్వబోతే ఆగ్రహం

### కంగుతిన్న వీఆర్‌ఏ సంఘ నేతలు

2 లో..



ప్రభాతవార్త ప్రతినిధి - హన్మకొండ : శనివారం ఓరుగల్లుకు వచ్చిన సీఎం కేసిఆర్‌కు వినతిపత్రం ద్వారా తమ గోడును చెప్పకుందామని హన్మకొండ హంటర్‌రోడ్డులోని మాజీ ఎంపి కెప్టెన్ లక్ష్మీకాంతరావు ఇంటివద్ద వినతిపత్రంతో వీఆర్‌ఏలు ఉండగా ఒక్కసారిగా సీఎం కేసిఆర్ వీఆర్‌ఏ సంఘ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గొంతుకోసుకొని

# వీఆర్‌ఏ ఆత్మహత్యాయత్నం

నెక్కొండ, ప్రభాతవార్త

వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ గత 69 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్న విషయం విధితమే. కాగా కేసిఆర్ నుండి ఎలాంటి స్పందనా రాకపోవడంతో మనస్థాపానికి గురైన దీక్షకుంట్ల గ్రామ వీఆర్‌ఏ మహమ్మద్ ఖాసీం శనివారం రిలే దీక్ష శిభిరం వద్ద బ్లేడ్‌తో గొంతుకోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే స్పందించిన సహచర వీఆర్‌ఏలు బాదితుడిని అడ్డుకొని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.



2లో..

# దేశంలోనే తెలంగాణ అగ్రగామి




(మొదటి పేజీ తరువాయి..)

అన్ని వసతులతో కూడిన ఈ క్యాన్సర్ మెడికల్ కళాశాలను ఇక్కడ ప్రారంభించడం ఓరుగల్లు ఉమ్మడిజిల్లా ప్రజలకు శుభపరిణామమని ఆయన వెల్లడించారు. వైద్య విద్య కోసం మన విద్యార్థులు ఇంకా విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని 2014కు ముందు తెలంగాణ ప్రాంతంలో 5 వైద్య కళాశాలలు ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చాక 12 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామని త్వరలోనే 33 జిల్లాలకు జిల్లాకొక మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసుకోబోతున్నామని ఈ సందర్భంగా కేసిఆర్ అన్నారు. ప్రతిమ మెడికల్ కాలేజి ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు అదనంగా 150 ఎంబిబిఎస్ సీట్లు వచ్చాయని సీఎం కేసిఆర్ పేర్కొన్నారు. వైద్య విద్యరంగంలో పనిచేస్తున్న ప్రతిమ యాజమాన్యం తాము పుట్టిన గడ్డపైన వరంగల్‌లో మెడికల్ కాలేజి కాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించడం శుభసూచకమని సీఎం కేసిఆర్ అన్నారు. నేడు సమాచార విప్లవం విశ్వవ్యాప్తంగా విస్తరిస్తున్నందన సమాచారం ఏ ఒక్కరి దగ్గర్లో లేకుండా నాలెడ్జ్ బ్యాంకు లేదు. ఎవరైనా పరిశోధిస్తే ఆ విజ్ఞానాన్నే అందరం సమూపార్జించే స్థాయిలో మనం ఉన్నామని అందరు చైతన్యవంతం కావాలని నేటి యువత నేటి విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఇతర దేశాలకు ఆదర్శంగా నిలువాలని సీఎం కేసిఆర్ ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల అండదండలతో కొనసాగిన ఉద్యమం అద్భుతంగా రాష్ట్రాన్ని సాధించిందని అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ వన్‌గా దూసుకు పోతుందని కేంద్ర మంత్రులు మాత్రం తెలంగాణ రాష్ట్రంపై తప్పుడు ప్రకటణలు చేస్తుండటం బాదాకరమని ఒకపక్క తెలంగాణ రాష్ట్రానికి వచ్చి ఆరోపణలు చేస్తూ మరోపక్క తెలంగాణకు అవార్డులను కేంద్రమే ప్రకటించడం ప్రజలు గమణిస్తున్నారని సీఎం కేసిఆర్ అన్నారు. భారత దేశంలో అమెరికా చైనా కంటే విశాలమైనటువంటి వ్యవసాయ భూభాగాన్ని కలిగి ఉందని ఆర్థిక వనరులు పుష్పలంగా ఉన్నప్పటికి కేంద్రం దేశ అభివృద్ధిని విస్మరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాగునీరు, త్రాగునీరు హరితహారంలో భాగంగా పచ్చలహారంగా తెలంగాణ రాష్ట్రం పరిశుభ్రంగా విరజల్లుతుందని గ్రామీణ అభివృద్ధి, పరిశుభ్రతకు కేంద్రమే అవార్డుల పంట ప్రకటించిందని దేశంలో ఏ రాష్ట్రానికి రాని అవార్డులు తెలంగాణకు దక్కాయని ఈ అభివృద్ధిలో మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అవుతుందని ముఖ్యంగా యువత ఏది మంచో



ఏది చెడో ఆలోచించుకోవాలని సీఎం కేసిఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తన్నీరు హరీష్‌రావు, ఎరరబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎంపీలు జోగినపల్లి సంతోష్‌కుమార్, దీవకొండ దామోదర్‌రావు, వద్దిరాజు రవిచంద్ర, పసునూరి దయాకర్, ప్రతిమ గ్రూప్ సంస్థల చైర్మన్ బోయినిపల్లి శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, మధుసూదనాచారి, బస్వరాజు సారయ్య, డా.బండా ప్రకాష్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌కుమార్, పాడికౌశిక్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, ఒడితెల సతీష్‌కుమార్, నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, శంకర్‌నాయక్, డా.టి.రాజయ్య, ముత్తిరెడ్డి, యాదగిరిరెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కార్పొరేషన్ల చైర్మన్లు మెట్టు శ్రీనివాస్, కే.వాసుదేవరెడ్డి, బొల్లం సంపత్‌కుమార్, వై.సతీష్‌రెడ్డి, బండ శ్రీనివాస్, మాజీ ఎంపి సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ గోపి, సీపీ తరుణ్‌జోషి, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషర్, ప్రావీణ్య, ప్రతిమ హాస్పిటల్స్ డైరెక్టర్లు డా.ప్రతీక్, డాక్టర్ హరిణి, డా.రమేష్, డా.అవినాష్, డా.రాముల్, పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.





# సీఎం పర్యటనలో అపశృతి



(మొదటి పేజీ తరువాయి..)

ఈఘటనలో మహిళ కానిస్టేబుల్‌కు స్వల్పంగా గాయాలయ్యాయి. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరిన సీఎం కేసీఆర్ జనగామ జిల్లాపెంబర్తి కళాతోరణంకు చేరుకున్నారు. కళాతోరణం వద్ద రాష్ట్రపంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్థానిక నేతలు ముఖ్యమంత్రికి శాలువా కప్పిస్వాగతం పలికారు. అనంతరం కాన్వాయ్ కదులుతుండగా సీఎం సెక్యూరిటికి చెందిన మహిళ కానిస్టేబుల్ కాన్వాయ్ ఎక్కేందుకు ప్రయత్నించి జారిపడిపోయింది. దీంతో అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది ఆమెకు సహాయపడగా కాన్వాయ్ వెక్కి వెళ్లిపోయింది.

# గిరిజనుల బాంధవుడు కేసిఆర్




**ములుగు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**
గిరిజనుల బాంధవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయం వద్ద ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆధ్వర్యంలో సిఎం కేసిఆర్ చిత్రపటానికి శనివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, జడ్పీటీసీలు సకినాల భవాని, గై రుద్రమదేవి అశోక్, టిఆర్ఎస్ నియోజవర్గ నాయకులు పోరిక గోవింద్ నాయకులు లంబాడీలతో కలిసి డ్యాన్స్ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సబ్బండ వర్ణాల సమగ్ర అభివృద్ధికి కేసిఆర్ సర్కారు విశేష కృషి చేస్తుందని తెలిపారు. ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన గిరిజన యూనివర్శిటీ ఏర్పాటును కేంద్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ములుగు జిల్లాలో హెల్త్ ప్రొఫైల్ పైలట్‌గా ఎంపిక చేయడం జరిగిందని, మెడికల్ కాలేజీని ఎర్పాటు చేశామని, నెల రోజుల్లో సిఎం కేసిఆర్ ములుగుకు రాబోతున్నాడని ఆమె పేర్కొన్నారు. ఎంసిహెచ్ హస్పిటల్‌ను మంజూరు చేసి అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గిరిజనులకు రిజర్వేషన్ అమలు చేయలేదని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యం కాదని చెప్పి గిరిజనుల గొంతు కోసిందని, ఎనిమిదేళ్లుగా కేంద్రంలో ఉన్న మతతత్వ పార్టీలను బొంద పెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. ఆదివాసీలు, గిరిజనులు, జంజారాలు ఇతర సామాజిక వర్గాలతో సమానంగా ఎదిగేందుకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ల కోటాను పెంచిందని, వారి సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి రూ. 75,450 కోట్లు కేటాయించిందని అందులో ఇప్పటి వరకు 47,258 కోట్లను ఖర్చు చేసిందని తెలిపారు. పల్లె ప్రగతితో గిరిజన పంచాయతీలు కళకళలాడుతున్నాయని గిరిజన విద్యార్థుల కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రత్యేకంగా 92 గురుకుల విద్యాలయాలను నెలకొల్పిన కేసిఆర్ మహోన్నత వ్యక్తని తెలిపారు. గిరిజన ఆవాసాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా రక్షిత తాగునీటిని అందిస్తుందని, ఎస్టీ మహిళలు 2,28,089 మందికి రూ.151 కోట్ల విలువైన కేసిఆర్ కిట్లు అందాయని అన్నారు. ఆసరా పథకం ద్వారా 3,75,316 మంది గిరిజనులకు రూ.4,286 కోట్ల పింఛన్ మొత్తాన్ని అందించిందని ఆమె తెలిపారు. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా 1,36,730 మంది గిరిజన ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం రూ.1,126.61 కోట్లను అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గంద్రకోట సుధీర్ యాదవ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వేల్పూరి సత్యనారాయణ రావు, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, టౌన్ ప్రసిడెంట్ చెన్న విజయ్, మండల యూత్ ప్రసిడెంట్ బైకాని సాగర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రాజా హుస్సేన్, బిసి సెల్ అధ్యక్షులు మామిడి అశోక్, టిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొంతుకోసుకొని వీఆర్ఏ ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి..)



69 రోజుల నుండి రిలే దీక్షలు చేస్తున్న వీఆర్ఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నుండి ఏ మాత్రం స్పందన లేదని, రిలే దీక్షల కారణంగా వీఆర్ఏలను కుటుంబాల పోషణ కష్టంగా మారిందని తన ఆత్మహత్యతోటైన ముఖ్యమంత్రి స్పందిస్తాడనే ఉద్దేశంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఖాసీం చెప్పారు. ఇటీవలనే కరోనా జబ్బుల నుండి బయటపడిన తనకు కరోనా కారణంగా చికిత్సకు రెండు లక్షల రూపాయలు అప్పు కాగా చాలి చాలని జీతాల కారణంగా అప్పులు మరింత పెరగడం, అప్పులు ఇచ్చిన వారి నుండి తీర్చమంటూ వత్తిళ్లు పెరిగాయంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏల పేస్కల్ చేయని కారణంగా వీఆర్ఏల ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. తాను ఆత్మహత్య చేసుకొనుటకు క్రిమీసంహారక మందు కొనుటకు డబులు లేకపోగా అప్పుకూడా పుట్టకపోవడంతో బ్లేడ్‌తో గొంతు కోసుకున్నట్లు ఖాసీం విలపిస్తూ చెప్పారు. తన చావుతోటైనా వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న ఉద్దేశంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. వీఆర్ఏ ఆరోగ్య పరిస్థితిని ఎస్ఐ సీమాపర్షిన్ ఆసుపత్రిక డాక్టర్ ప్రార్థును అడిగి తెలుసుకోగా ప్రమాదం ఏమి లేదని చెప్పారు. వీఆర్ఏ ఖాసీంకు భార్య, ఇద్దరు పిల్లాలున్నారు.

# డ్రామాలు చేస్తున్నారా

(మొదటి పేజీ తరువాయి..)

ఊహించని పరిణామంతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాకు చెందిన వీఆర్ఏలు కంగుతిన్నారు. కాగా 69 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు చేపట్టి 23వేల కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయని తమ సమస్యలను తీర్చాలని జిల్లా మంత్రుల సహాయం ద్వారా సీఎం వద్దకు వెళ్లగా ఎవ్వరు ఊహించని విధంగా సీఎం కేసిఆర్ తాము ఇచ్చిన వినతిపత్రాన్ని చించేసి ఏం డ్రామాలు చేస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేయడం పట్ల వీఆర్ఏ సంఘ నేతలు వీఆర్ఏలు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. మంత్రులకు ఎమ్మెల్యేలు సైతం సీఎం ఒక్కసారిగా వీఆర్ఏలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటనకు నెవ్వెర పోయారు. కాగా వీఆర్ఏల సమస్యలను వినాల్సిన ముఖ్యమంత్రి ఈవిధంగా అసహనం వ్యక్తం చేయడం ఏమిటని రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు విచారం వ్యక్తం చేస్తున్నారు. కాగా సీఎం పర్యటన రోజే వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఖాసీం అనే వీఆర్ఏ గొంతుకోసుకొని ఆత్మహత్య చేయడం ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.



## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



**దుగ్గొండి, అక్టోబర్ 1, ప్రభాతవార్త**
మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని స్థానిక సర్పంచ్ పాశం పోషాలు అన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో శనివారం మన గ్రోమోర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పురుషులతో పాటుగా స్త్రీలను సమానంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రోమోర్ ఏఎంఎం సునిల్‌రావు, మేనేజర్ నాగరాజు, మహిళలు పాల్గొన్నారు.

## ధనలక్ష్మిదేవిగా దుర్గామాత



**దుగ్గొండి, అక్టోబర్ 1, ప్రభాతవార్త**
మండల కేంద్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో శనివారం రోజున దుర్గామాత ధనలక్ష్మిదేవిగా అలంకరణతో దర్శనం ఇచ్చారు. దుర్గామాతకు నగదుతో ప్రత్యేక అలంకరణ చేశారు. తిమ్మంపేట లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో దుర్గామాత ధనలక్ష్మిదేవిగా దర్శనం ఇచ్చారు. భక్తులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు రాము, మణికంఠ, సందీప్, కొలిపాక విక్రమ్, పొలోజు అశ్విత్, తొగరు ఫణీంద్ర, రావుల నటరాజన్, అలువాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**మంథని, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
మంథని మండలంలోని గద్దలపల్లి గ్రామంకు చెందిన రైతు ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. వివారల్లోకి వేళ్ళితే మంథని మండలంలోని గద్దలపల్లి గ్రామంకు చెందిన కుర్మాశెట్టి సతీష్ రైతు వ్యక్తి ఎద్దుపై శుక్రవారం అర్థరాత్రి ఫ్యాన్ తెగి ఎద్దుపై పడటంతో విద్యుత్ షాక్ తగిలి ఎద్దు మృతి చెందింది. దీంతో రైతు కుటంబం కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఎద్దు విలువ సుమారుగా రూ.50 వేలు ఉంటుందని పలువురు రైతులు అంటున్నారు. అదే విధంగా రైతును ప్రభుత్వ పరంగా రైతును అందుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు

## ఐసిడిఎస్ బతుకమ్మ సంబురాలు....



**టేకుమట్ల, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరోజన హాజరై పండ్లు కూరగాయాలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అనంతరం సూపర్‌వైజర్ సరోజన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఆడపడుచులకు అతి పవిత్రమైనదాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వ్వాడి టీచర్లు తిరుమల నిర్మల విమల, నిర్మల వనమాల, చంద్రకళ, నీల భాగ్యలక్ష్మి శ్రీదేవి, బిందు విజయ అరుణ రమదేవి, పద్మ మహిళా సంఘం అధ్యక్షురాలు రజిత, స్వాతి సరోజ పద్మ తదితరులు పాల్గోన్నారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో యువకులకు గాయలు

**నడికూడ, ప్రభాతవార్త**
హన్మకొండ పరకాల మార్గ మద్యలో నడికూడ మండలం దర్మారం గ్రామ శివారులో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కొంత మంది యువకులకు గాయలైనట్లు తెలుస్తున్న సమాచారం హన్మకొండ నుండి పరకాల వైపు కొంత మంది యువకులు హన్మకొండ వైపు నుండి పరకాలకు వచ్చే మార్గ మద్యలో ప్రమాదం జరిగిందని అందులో ఇద్దరికి గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తుంది. వీరు పరకాల పట్టణానికి చెందిన వారుగా గుర్తించారు. దీనిపై పరకాల పోలీసులను వివరణ కోరగా మాకు ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

### ఆడబిడ్డల గౌరవాన్ని చాటే పూల వేడుక
### ఏడవరోజు వేపకాయలతో అలంకరణ
### ఆడిపాడిన మహిళా ఉద్యోగులు
### కోలాట నృత్యాలతో బతుకమ్మకు పూజలు



**కార్పొరేషన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
తెలంగాణ ఆచార సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు ఏడవ రోజు శనివారం అంబరాన్నంటాయి. ఆడబిడ్డల గౌరవాన్నిచాటే పూల వేడుకలో మహిళా ఉద్యోగులు, మహిళలు ఉత్సాహంతో ఆడిపాడారు. ఖమ్మం నగరంలోని మమత రోడ్‌లో వివిసి గార్డెన్ నందు రాత్రి కోలాట నృత్యాలతో బతుకమ్మకు పూజలు నిర్వహించారు. వివిసి అండ్ విఆర్‌ఏ గ్రూప్ ఎండి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పూల పండ్లను వేపకాయల బతుకమ్మగా పేర్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ మానవ సంబంధాలను పటిష్టం చేసే విధంగా సంస్కతి, సంప్రదాయాలకు ప్రతీకగా అభివర్ణించారు.

ఎంగిలి పూలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకుంటున్నారు. వివిసి అండ్ విఆర్‌ఏ గ్రూప్ చైర్మన్ వంకాయలపాటి ద్రౌపతి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ అనేది స్త్రీ సన్మానం కొరకు జరుపుకునే పండుగ అని వివరించారు. బతుకమ్మ అంటే మాతృదేవత సజీవంగా వచ్చినదని అర్ధంగా అక్కడ విచ్చేసిన మహిళలకు బోధించారు. పండుగలను ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం ఆనందాయకంతో పాటు బతుకమ్మ సంబరాల్లో కోలాటాలలో గ్రూఫ్ ఆఫ్ కంపెనీ ఉద్యోగులు పూజించారు. నిలువెత్తు బతుకమ్మను పేర్చినెత్తిపై పెట్టుకొని మహిళాలోకం పూల పండుగను పూలతో అలంకరించి బతుకమ్మ భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుధ్యం.. పల్లెల్లో అతలాకుతలం

**రఘునాథపాలెం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
భారీ వర్షాల ప్రభావంతో పారిశుధ్యం పడకేసింది. పల్లె సీమల్లో ఎక్కడా చూసిన గుంతలు ఏర్పడి అతలాకుతలంగా ఉన్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావం గ్రామాలను కుదిపేసింది. తక్కువ సమయంలో ఎక్కువ వర్షాలు కురవడంత పల్ల ప్రాంతాల్లో నీరు నిలిచి బాటసారులకు ప్రాణసంకటంగా ఉంది. వాగులు పొంగి చెప్టాల మీదుగా ఇంకా నీరు ప్రవహిస్తూనే ఉంది. పరిసర గ్రామాల్లో ఏర్పడిన మురికి గుంటల్లో నీటి మళ్లింపు జరగకపోవడంతో దుర్గాంధం వెదజల్లుతుంది. ఇండ్ల నుంచి బయటకు రావటానికి వృద్దులు సైతం జంకుతున్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు నీటి నిల్వ వలన దోమలు సైతం స్వైరవిహారం చేస్తున్నాయి. కనీసం బ్లీచింగ్ చల్లటం, క్లోరినేషన్ చేయకపోవడం, ఇండ్ల పరిసరాల చుట్టూ మురికి కూపంగా సైడ్



కాలువలు దర్శనమిస్తున్నాయి. వర్షాల కారణంగా గ్రామాల్లో రహదారులు భయానక వాతావరణంగా ఉన్నాయి. పంచాయతీల్లోని ప్రజాప్రతినిధులు వర్షాలు తెరిపి ఇచ్చినప్పటికి పారిశుధ్యం మీద దృష్టి సారించడం లేదని ప్రజలు వాపోతున్నారు.

## ఫుడ్ ఇన్స్‌ఫెక్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల మేళా

### జోరుగా రిజిస్ట్రేషన్లు
### ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫుడ్ ఇన్స్‌ఫెక్టర్ కిరణ్‌కుమార్

**ఖమ్మం, ప్రభాతవార్త, అక్టోబర్ 1:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఆహార భద్రత తనిఖీల్లో శాకలో రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించారు. అందులో భాగంగా ఖమ్మం ఉమ్మడి జిల్లాలో శనివారం జోరుగా రిజిస్ట్రేషన్ మేళా కొనసాగింది. ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఫుడ్ ఇన్స్‌ఫెక్టర్ రాయపూడి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. రెస్టారెంట్‌లు, హోటల్స్, కిరాణా షాపులు, బేకరీస్, స్వీట్ షాపులు, జ్యూస్ పాయింట్స్, పప్పు మిల్లులు, రైస్ మిల్లులు, వైన్ షాప్స్, బార్లు, మినరల్ వాటర్ తదితర వ్యాపార కార్యాకలాపాలు నిర్వహించే సంస్థలు రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకోవాలని ఫుడ్ ఇన్స్‌ఫెక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. గతంలో ఒకేసారి రిజిస్ట్రేషన్ పరిమితి ఉండేదని, రిజిస్ట్రేషన్ తప్పనిసరి కావడంతో ఈ అవకాశాన్ని వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు

### రూ. 1.40 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
### త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశం

**కార్పొరేషన్ ఖమ్మం, అక్టోబర్ 1:**
ఖమ్మం నగరంలోని పలు డివిజన్‌లలో రూ. 1.40 కోట్లతో నిర్మించనున్న సిసి సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరంలోని 44వ డివిజన్ లెనిన్ నగర్‌లో రూ. 45 లక్షలు, 45వ డివిజన్ బొమ్మన సెంటర్‌లో రూ.50 లక్షలు, 31వ డివిజన్ పంపింగ్‌వెల్ రోడ్‌లో రూ. 45 లక్షలు మొత్తం రూ.1.35 కోట్లతో నిర్మించనున్న సిసి సైడ్ డ్రైయిన్స్ నిర్మాణ పనులకు మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా, మున్సిపలన కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు పాలెపు విజయ, బుడిగం శ్రీను, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## కర్ణాటక రాష్ట్రంలో బతుకమ్మ పండుగ సంబరాలు

పరకాల, అక్టోబర్ 1, ప్రభాతవార్త



కర్ణాటక రాష్ట్రం మెడికల్ జిల్లా కూర్గ్ పర్యాటక పట్టణంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన విహారి విజ్ఞాన విహార యాత్ర కుటుంబ సభ్యులు దసరా పండుగ శుక్రవారం రాత్రి పూట బతుకమ్మని తీరొక్క పూలతో అలంకరించి బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడిపాడారు. వీరితో పాటు కేరళ, తమిళనాడు నుంచి వచ్చిన పర్యటకులు కూడా బతుకమ్మ పండుగ పాటలు పాడి హోరెత్తించారు. ఈ సందర్భంగా విహారి అధ్యక్షులు చందా రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ఇనుమడింప చేసే బతుకమ్మ పండుగ సంబరాలు కర్ణాటక రాష్ట్రంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ బతుకమ్మ పండుగ సంబరాలులో విహారి మహిళా సభ్యులు చందా స్వరాజ్యం, కామిడి సరితారెడ్డి, కామిడి శ్రీదేవిరెడ్డి, పొట్లపల్లి దాక్షాయనీ, వేల్పుల లక్ష్మి, దావు శ్రీలత, దండే కళ్యాణి, లక్ష్మి, ప్రతిభ, మాధంశెట్టి నిర్మల, శ్రీనిధి, పల్నాటి ఉమ, హర్షిని, శ్రీజ యం.శివకుమార్, రమేష్, కామడి సతీష్రెడ్డి, శ్రీదర్‌రెడ్డి, రాజమౌళి, సత్యనారాయణ, శంకర్‌రావు, కర్నాకర్, రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

## దామెర చెరువు జలవిహార యాత్రలో

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, అక్టోబర్ 1, ప్రభాతవార్త



దామెర చెరువు... ఇది నిన్నమొన్నటిదాకా ఒక చెరువు... రైతుల పంటల సాగుకు నీటిని ఇచ్చే వరప్రదాయిని. చేపల ఉత్పత్తి కేంద్రం.. ఓ చిన్న పాటి విహార కేంద్రం... కానీ ఇప్పుడు ఈ దామెర చెరువు పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే పట్టణ ప్రజలను మరింతగా ఆకర్షించేందుకు... జల విహారం చేసి... ఆనంద సాగరంలో మునిగి తేలేందుకు వీలుగా బోట్‌ను ఏర్పాటు చేశారు. జలవిహారం చేసేందుకు వీలుగా ఒక పెద్ద బోటును పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ శనివారం ప్రారంభించారు. బోట్‌ను ప్రారంభించి ఎమ్మెల్యేతో పాటు స్థానిక నేతలు బోట్‌లో విహరించి అందరికి ఆనందాన్ని కలిగించారు. ఆదివారం నుంచి అక్కడికి వచ్చే సందర్శకులు బోటు వివరాలు చేసే విధంగా నిర్వాహకులు చర్యలు చేపట్టారు. వేసవిలోనూ దామెర చెరువులో జలమట్టం తగ్గకుండా ఉండడంతో సందర్శకులు హాయిగా వివరించడానికి అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శేషు, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సబ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేడుకగా దేవీశరన్నవరాత్రులు

పరకాల, అక్టోబర్ 1, ప్రభాతవార్త



దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్దల మధ్య సాగుతున్నాయి. పరకాల పట్టణంలోని శ్రీభవానీ కుంకుమేశ్వర ఆలయంలో అమ మ్మవారు మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి అమ్మవారికి సామూహిక హారతి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఆలయంలో నిత్యానిహికము సహస్రనామార్చన కాత్యాయనీ ఆలయంలో నిత్యానిహికము సహస్రనామార్చన కాత్యాయనీ క్రమంలో శ్రీమహాలక్ష్మి దేవిగా భక్తులకు కనువిందు చేయగా కుంకుమేశ్వరస్వామి దేవస్థానం శైవాంగ పండితులు కొమ్మలపల్లి సంపత్‌కుమార్‌శర్మ, అచార్యత్వమున దేవీనామ సంకీర్తనలతో విశేష సాంస్కృతి కార్యక్రమాలతో మహా వైభవితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శరన్నవరాత్రి సందర్భంగా అమ్మవారిని శైలి పుత్ర క్రమంలో శ్రీస్వర్ణ కవచాలను కృత దుర్గాదేవిగా వివిధ హోమా తర్పణ పారాయణలతో లోక కళ్యాణార్థం శ్రీభవాని రాజరాజేశ్వరీ దేవీ ప్రీతిగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి శ్రీధర్, ఎర్రం రాజు, ఏకు రగుపతి, పోచు సుజాత రాజు, రావలకొలను ప్రసాద్, కందుకూరి శ్రీధర్, ఈవో వెంకటయ్య, ఆలయ వంశానుజాత, అర్చకులు నాగభూషణ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## కేసిఆర్ జాతీయ పార్టీ శుభపరిణామం

### టిఆర్ఎస్ జిల్లా నాయకుడు బొచ్చు జితేందర్

పరకాల, అక్టోబర్ 1, ప్రభాతవార్త



సీఎం కేసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, కేసిఆర్ నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నామని టిఆర్ఎస్ జిల్లా నాయకుడు బొచ్చు జితేందర్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు రాజకీయ పలుకుబడి కోల్పోతున్న సందర్భంలో కేసిఆర్ జాతీయ పార్టీ నెలకొల్పడం మంచి పరిణామమన్నారు. దేశ రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర రావట్లేదని, కొంతమంది వ్యాపారుల కోసం విధానాలు మారుస్తున్నారంటూ కేంద్రం వైఖరిని తప్పుబట్టారు. అన్ని ప్రాంతాలు, వర్గాల ఆదరణ చూరగోని కేసిఆర్ దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లారని ఆయన తెలిపారు.

## ఉచిత కంటి పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

రాయపర్తి, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి పవన్‌సాగర్ అన్నారు. శనివారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో శరత్‌లేసార్‌ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీజ, కౌన్సిలర్, గుంశావలి, హెల్త్ వర్కర్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## కాత్యాయినిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

భీమదేవరపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త

కొత్తకొండ వీరభద్ర దేవస్థానంలో అమ్మవారు కాత్యాయినీగా మారారు. శనివారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు కాత్యాయని రూపంలో అర్చకులు అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కిషన్ రావు, ఉప ప్రధానార్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు సదానందం అర్చకులు రాంబాబు శ్రీకాంత్ రమేష్ వినయ్ శరత్‌చంద్ర శివకుమార్ ఆఫీస్ సిబ్బంది సందీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రాజనాల

పోచమ్మమైదానం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని చౌరస్తా కొండూరి వారి వీధిలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్న ప్రసాద ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు భోజనాలు వడ్డించిన తెరాస రాష్ట్ర నాయకులు రాజనీల శ్రీహరి. ఈ కార్యక్రమంలో దుర్గా మాత ఉత్సవ కమిటీ సభ్యులు గోపి కిషన్ లహోటి, రామ్ కిషోర్, నవల్ కిషోర్ ముద్దాడతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

పరకాల, అక్టోబర్ 1, ప్రభాతవార్త



గిరిజన రిజర్వేషన్ 6 నుండి 10 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల స్థానిక శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి నాయకత్వంలో పరకాల పట్టణంలో 17వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి గోపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగాల పాలకుర్తి గోపి మాట్లాడుతూ గత పాలకులు ఏమాత్రం గిరిజనుల కోసం ఎనాడు పట్టించుకోలేదని స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ గిరిజనుల కోసం రిజర్వేషన్ పెంచి మాకు దేవుడు అయ్యాడని రానున్న రోజుల్లో గిరిజన బందు పథకం ప్రవేశపెట్టి గిరిజనుల బ్రతుకుల్లో మార్పు తెస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. అనంతరం మడికొండ శ్రీను మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా ప్రతిపదికన ఎస్టీ రిజర్వేషన్లను 10 శాతానికి పెంచుతామని సీఎం కేసిఆర్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీ గిరిజనులకు రాజ్యాంగబద్ధంగా న్యాయమైన వాటా అందించేందుకు ప్రభుత్వ తీసుకొన్న ఈ నిర్ణయం ఒక ముందడుగు అని కొనియాడారు. గతంలో అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం బేఖాతరు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఎస్టీ రిజర్వేషన్లను పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు, కౌన్సిలర్ అడప రాము, నాయకులు తోట రవీందర్, సిలువేరు మనోహర్, వార్డు ప్రజలు, ఎస్టీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ జగన్నాథం, జంపయ్య, గంగయ్య, చిన్నా, సుంకయ్యా, సారమ్మ, అనసూర్య, అజయ్, ప్రభు, శివ, సంపత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నిర్ణయం గిరిజనులకు న్యాయం

దోర్నకల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:



గత ఎన్నో సంవత్సరాలుగా గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంపుపై అనేక పోరాటాలు చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని ముత్యాలమ్మ సెంటర్లో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంపుపై ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యా నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ పెంపుతో గిరిజన వర్గాలలో ఆనందం వ్యక్తమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నున్నా రమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటి లింగం, పట్టణాధ్యక్షులు కత్తెరసాల విద్యాసాగర్‌రావు, ఎంపీపి డిఎస్ బాలు నాయక్, సొసైటీ చైర్మన్ చేరెడ్డి భిక్షం రెడ్డి, జెడ్పీటీసి పొలిశెట్టి కమల రామనాథం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

తొర్రూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త:

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా శనివారం డివిజన్ కేంద్రంలోని దాకూరి రాములును తహశీల్దార్ రాఘవరెడ్డి సన్మానించారు. జాతీయ ఎన్నికల సంఘం సూచనల మేరకు 100 సం॥లు పైబడిన ఓటరును సన్మానించడంలో భాగంగా 102 సం॥లు ఉన్న రాములును సన్మానించడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఓటు హక్కును తప్పనిసరిగా వేసి నిష్పక్షపాతంగా ఎన్నికల్లో పాల్గొని ప్రజాస్వామ్య విజయానికి దోహదపలన్నారు.



## రిజర్వేషన్ల పెంపుతో తెలంగాణ గిరిజనులు ఆనందం

### - మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షులు ధరావత్ జైసింగ్ నాయక్

తొర్రూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త:



మాట ఇస్తే మడమ తిప్పని మహానాయకుడని మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షులు ధరావత్ జైసింగ్ నాయక్ అన్నారు. శనివారం డివిజన్ కేం ద్రంలో ఆయన మాట్లాడుతూ అభినవ అంబేద్కర్ గిరిజనుల పాలిట సేవాలాల్ మహారాజ్ కేసీఆర్ అని కొనియాడారు. గిరిజనులకు రిజర్వేషన్ 6 శాతం నుండి 10 శాతానికి పెంచి గిరిజనుల పాలిట దేవుడయ్యారన్నారు

## క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుంది

మరిపెడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త:

క్రీడాకారులకు క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు డిఎస్ రవిచంద్ర అన్నారు. శనివారం మండలంలోని ఆనేపురం గ్రామ సమీపంలో మేగ్యా తండ గ్రామ పంచాయితీ పరిధిలో క్రికెట్ టోర్నమెంట్ క్రీడలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఇరుజట్ల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందుతాయని, క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఓడినవారు నిరుత్సాహ పడకుండా గెలుపుకోసం ఎల్లప్పుడూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు గుగులోతు రాంబాబు, తేజావత్ రవీందర్, అచ్యుతరావు, వెంకన్న, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని, ప్రనజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ వైదేహి, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నాం

## గిరిజన రిజర్వేషన్ చట్టబద్ధతకు కృషిచేయాలి



గార్ల, అక్టోబర్1 ప్రభాతవార్త:

గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పిస్తు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం జీఓను జారి చేయడం అభినందనీయమని, జారిచేసిన జీఓను త్వరగా చట్టబద్ధంగా అమలు చేయడానికి కృషి చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టి మండల కన్వినర్ మాళోత్ భానునాయక్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతు యేండ్ల తరబడి పోడునుసాగు చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్న గిరిజనులకు సాగు హక్కు పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో రైతులకు రుణాలు అందిస్తు వెంటవెంటనే రుణమాఫి చేసి రైతుఅభ్యున్నతికి ఎంతగానో పాటు పడ్డారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగకల్పన, అందరికి ఉచితంగా నాణ్యమైన వైద్యం, విద్యార్థులకు ఉన్నత విద్యకు రియాంబర్స్‌మెంటు కల్పించి వారి ఉన్నతభవిష్యత్‌కు బంగారు బాటలు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సమీప నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు అజ్మీర బాలాజీనాయక్, బూర్క కాంతారావు, నరేష్, మంగిలాల్, చిన్నా, మాన్‌సింగ్, తదితరులున్నారు.

## పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి



గార్ల, అక్టోబర్1 ప్రభాతవార్త:

గ్రామపంచాయితీల ఆద్వర్యంలో పంచాయితీల పరిధి గ్రామాలలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబా అన్నారు. శనివారం మండల పరిధి పెద్దకిష్టాపురం, చిన్నకిష్టాపురం గ్రామపంచాయితీలను అకస్మికంగా సందర్శించి పంచాయితీ రికార్డులను తనిఖీలు చేసి తగు సూచలను, సలహాలను చేశారు. ఈసందర్భంగా ఆయా పంచాయితీలలో పల్లెప్రగతిలో నిర్వహించిన పనుల గూర్చి ఆరాతీసారు. వర్షాలకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలనున్నందున వ్యాధుల భారిన పడకుండా మురుగు నీరు నిల్వకాకుండా డ్రైనేజీ పూడికపనులు నిర్వహించాలని, పరిసరాల పరిశుభ్రతల పట్ల శ్రద్ధచూపి అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు గంగావత్ కుంతి, గంగావత్ రుక్మిణి, మండల పంచాయితీ అధికారి కుమారస్వామి, పంచాయితీల కార్యదర్శులు క్రాంతి, సరిత, తదితరులున్నారు.




## అన్నివర్గాల అభ్యున్నతియే లక్ష్యంగా తెరాస ప్రభుత్వం కృషి

గార్ల, అక్టోబర్1 ప్రభాతవార్త:



రాష్ట్రంలో అన్నివర్గాలను సమన్యాయ దృషితో చూస్తు వారి అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని టిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ అమలుకు జీఓను విడుదల చేయడాన్ని హర్షిస్తు శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణంలో గిరిజనులతో కలిసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల హామీలను నెరవేర్చుతు రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ఆదిశగా ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. దళితులకు దళితబంధు ఇవ్వడమే కాక గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ అమలు చేయడమే కాక గిరిజన బంధు కల్పించడం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను అర్హులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిని సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, సర్పంచ్‌ల సంఘం మండల అద్యక్షులు ధరావత్ సక్రు, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, నాయకులు పల్లెబోయిన లింగయ్య, ఎస్టిసెల్ మండల అద్యక్షులు మాళోత్‌రమేష్, నూనావత్ నర్సింహనాయక్, జాటోత్ రమేష్, ఆడెపు వెంకటేశ్వర్లు, రావూజినాయక్, గద్దపాటి నర్సింహరావు, బిసిసెల్ కార్యదర్శి రెడ్డిమల్ల ఉమేష్, కోంద్రు జయరాజ్, సిరిమర్తి చంద్రశేఖర్, అలవాల శ్రీనివాస్, గట్టుశంకర్, బాదావత్ చంటి, శివాజీ, దేశపాక మురళికృష్ణ, కిరణ్, సోషల్ మీడియా ప్రతినిధి వల్లపుదాసు వెంకటేశ్వర్లు, గుగులోత్ సాయికుమార్, తదితలురున్నారు.

## మహిళలకు బతుకమ్మ చీరల పంపిణి

గార్ల, అక్టోబర్1 ప్రభాతవార్త:



దసరా పండుగను కుటుంబాలు ఆనందంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఉచితంగా అందించిన బతుకమ్మ చీరలను మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఆద్వర్యంలో చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణి కార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొని సర్పంచ్‌తో కలిసి మహిళలకు పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ పండుగను ఎంతో వైభవంగా నిర్వహించడమే కాక ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకల విశిష్టత, గొప్పతనాన్ని చాటుతున్న ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంను అన్నిరంగాల్లో అభివృద్ధికి అన్నిరాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచేవిధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. నూతన బతుకమ్మ చీరలతో మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, అనిల్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయితీ సిబ్బంది, మహిళలు, తదితరులున్నారు.

# నర్సంపేట వార్త



## బిట్స్ కళాశాలలో ఆయుధ పూజ



**నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని లక్నెపెల్లి బిట్స్ కాలేజీలో మెకానికల్ డిపార్ట్‌మెంట్‌లో దసరా పండుగను పురస్కరించుకొని ముందస్తుగా ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వోడీ ఫణీంద్ర, అధ్యాపకులు రాధాకృష్ణ, సీమబేగం, రవళి, టెక్నీషియన్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధైర్యపడకండి ఆందోళనలు చేద్దాం

**నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త**



వీఆర్‌ఏలు అధైర్యపడవద్దని అందరం కలిసికట్టుగా సంఘటిత పోరాటం చేసి హక్కులను సాధించుకుందామని వీఆర్‌ఏల సంఘం జెఏసి వరంగల్ జిల్లా కార్యదర్శి వీరన్న అన్నారు. వీఆర్‌ఏల ఆందోళన శనివారం నాటికి 69వ రోజుకు చేరుకుంది. ముఖ్యమంత్రి కేసిఆర్ వరంగల్ పర్యటనకు రావడం నెక్కొండలో వీఆర్ఏ ఖాసీం మనస్థాపానికి గురై ఆత్మహత్య యత్నానికి పాల్పడడం జరిగింది. ఈ సందర్భంగా వీరన్న ఖాసీంను పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. వీఆర్ఏ మిత్రులు ఎవరు ధైర్యం కోల్పోకూడదని ఆత్మహత్యలకు పాల్పడకూడదని కలసికట్టుగా ఆందోళనలు చేస్తామన్నారు. ఆయనతో పాటు స్థానిక వీఆర్‌ఏలు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు దొంతి పరామర్శ



**చెన్నారావుపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బాధిత కుటుంబాలను ఎఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి తాత మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన కాశెట్టి శంకర్‌లింగంలు మృతిచెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని వారి మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందయాకయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీరోద్దిన్, గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, ఇంద్రసేనారెడ్డి, లింగస్వామి యూత్ అధ్యక్షుడు బండి హరీష్, సిద్దెన మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి వేడుకలు

**నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త**



పట్టణంలోని 10వ వార్డులో గల పోచమ్మ దేవాలయంలో దుర్గామాతకు ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. మహాలక్ష్మి అలంకరణలో నిశాంత్‌శర్మ అవదాని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, వార్డులోని మహిళలు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### కాత్యాయని రూపంలో వాసవిమాత...

స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దేవాలయ అధ్యక్షులు అంచూరి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పుష్పార్చన చేస్తూ దంపతులు అమ్మవారి విగ్రహానికి పూజలు ఘనంగా నిర్వహించి వాసవి మాతకు ఇష్టమైన రూపమైనందున భక్తులు పుష్పాలతో ఆనంద రూపం చేశారు. ఈ వేడుకల్లో శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, వంగేటి గోవర్ధన్, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్తా, పబ్బా సుదర్శన్, బాదం విజయ్, పిన్న రామనాథం తదితరులు పాల్గొన్నారు.

### 14వ వార్డులో మహాన్నదానం...

పట్టణంలోని 14వ వార్డులో జనతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, ఓబీసీ సెల్ అధ్యక్షులు ఒర్సు తిరుపతి, కౌన్సిలర్లు ఎటకంటి విజయ్‌కుమార్,



జనతా యూత్ అద్యక్షులు శ్రీరామోజు మురళి, దొమ్మటి సంతోష , కొండోజు చరణ్, నెల్లుట్ల శివకుమార్, జనతా యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా ఉత్సవాలకు రూ.16లక్షలు

**నర్సంపేట, ప్రభాతవార్త**

సద్దుల బతుకమ్మ, దసరా పండుగ నిరా ్వహణ ఖర్చుల కోసం కేటాయించామని మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ తెలిపారు. శనివారం పురపాలక సంఘం పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ రజినికిషన్ మాట్లాడుతూ దసరా పండుగ ఘనంగా నిర్వహించడం కోసం రూపాయలు 16లక్షలు, అదేవిధంగా అడ్వర్టైజ్‌మెంట్ పెంపుదల, మాదన్నపేట రోడ్డు వెడల్పు మాస్టర్ ప్లాన్ కోసం రూ. 29,500, ఎన్ ఐ య యూ ఎం కు మాదన్నపేట పెద్దకాల్వపూడికతీతకు 4.99లక్షలు, అదేవిధంగా డంపింగ్ యార్డు వద్ద చెత్తను లిఫ్ట్ చేయుటకు రూ.4.99లక్షలతో పాటు 16 అంశాలకు పాలకవర్గం ఆమోదం తెలిపిందన్నారు. వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, కమీషనర్ వెంకటస్వామి, వలంపురం కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

## కార్మికుడి కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో భవన నిర్మాణ కార్మికుడి కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకులు శనివారం పరామర్శించారు. గ్రామంలోని కొసవాడకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు మద్దునూరి మీనయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. ఈ మేరకు విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్య కార్మికుడి మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తమవంతు సహాయాంగా 50 కిలోల బియ్యాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, మాదాసి కుమారస్వామి, జాగృతి మండల అధ్యక్షుడు మూడు రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట్ట సాంబయ్య, యాకుబ్ తదితరులు ఉన్నారు.

## ఆరె సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**దుగ్గొండి, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

ఆరె సంక్షేమ సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పల్లాటి రఘును కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో శనివారం ఆరె సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులు రఘుసాల కర్ణాకర్, ప్రధాన కార్యదర్శి ఇటుకాల దేవేందర్, సహాయకార్యదర్శి అల్లాటి సుమన్, కోశాధికారి రంపీస నవీన్, ముఖ్య సలహాదారులుగా రంపీస సురేష్, నర్సింగరావు, అల్లాటి రాజేశ్వర్, కమిటీ సభ్యులు బూర్గుల విజేందర్, ఇటుకాల రాజేశ్వర్‌రావు, అల్లాడి రంజిత్, రంపీస రాజు, రంపీస రాధకృష్ణ, రఘుసాల తిరుపతి, రాజేశ్వర్‌లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ బుస్సారి రవీందర్, ఒలిగె నర్సింగరావు, మోహన్‌రావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

## టిఆర్ఎస్ మండల కన్వీనర్‌కు సన్మానం



**చెన్నారావుపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల టిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డిని ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి ఇటీవలే నియమితులైన విషయం తెలిసిందే. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్య ఆధ్వర్యంలో కృష్ణారెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఎలాంటి వ్యక్తిగత విభేదాలు ఉన్నా పక్కనపెట్టి కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులంతా ఐక్యతను చాటుకోవాలన్నారు. పార్టీ చేపట్టే కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సబ్యులు ఎండి.రఫి, నాయకులు, కార్యకర్తలు మహేందర్‌రెడ్డి, మూడు రమేష్, సాదు నర్సింగరావు, నర్మెట్ట సాంబయ్య, గుగులోతు రాజు, యాకుబ్, జంగిలి కిరణ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి గిరిజనులు ఎల్లప్పుడు రుణపడి ఉంటారు

**చెన్నారావుపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు గిరిజనులు ఎల్లప్పుడు రుణపడి ఉంటారని గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంగోతు భద్రయ్య, టిఆర్ఎస్ మండల యువ నాయకుడు బోడ మురళీనాయక్‌లు అన్నారు. లంబాడ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంచడం పట్ల వారు హర్షతిరేకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు సాధ్యం కానిది కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వానికే సాధ్యం అయిందన్నారు. ఇప్పటికే గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి మరోసారి తన యొక్క హామీని నెరవేర్చాడన్నారు. రిజర్వేషన్లు పెంచుతామని చెప్పిన కొన్ని రోజుల్లోనే జీవో జారి చేయడం ఎంతో గర్వకారణమన్నారు. ఇలాంటి రిజర్వేషన్లను లంబాడ గిరిజన తెగల వారంతా సద్వినియోగం చేసుకుంటూ ఆయా రంగాల్లో మరింత బలోపేతం కావాలన్నారు.

# తప్పడు ప్రకటనలు మానుకోవాలి



### మచ్చలేని పొలిటీషియన్ నేను
### మా జీవితం ప్రజా సేవకే అంకితం
### క్రమశిక్షణతో పార్టీని బలోపేతం చేస్తున్నాం
### టిఆర్ఎస్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్

*ములుగు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :*

తనపై తప్పుడు ఆరోపణలు, ప్రకటనలు చేయడం మానుకొని టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందరం కలిసి సమిష్టిగా పనిచేయాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ములుగు ఎంపీపీ భర్త గండ్రకోట సుధీర్ యాదవ్ అన్నారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తనపై నిరాధారమైన ఆరోపణలు చేశాడని, ఇది సరికాదని ఆయన పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తన భార్య ఎంపీపీ హోదాలో ఒక మహిళా అయినప్పటికీ నిత్యం ప్రజల మధ్యలో ఉంటుందని, ఆమెతో పాటు నేను సైతం ములుగు మండలంలోని పలు గ్రామాలలో తిరుగుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని ఇందులో తాను చేసిన తప్పేమి ఉందని ఆయన తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు చేసిన ఆరోపణలు పూర్తిగా అర్ధరహితమని, తాను భూ కబ్జాలు, అక్రమ వసూళ్లు చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని ఆయన పేర్కొన్నారు. తాను క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నానని, వ్యక్తిగతంగా బురద జల్లె ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని సుధీర్ యాదవ్ తెలిపారు. తనతో పాటు నా భార్య ఎంపీపీ హోదాలో మా దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం మేం చేసిన తప్పా అని ఆయన ప్రశ్నించారు. ఎవరి పరిధిలో వారు ప్రజల సమస్యలను పరిష్కరించాలని, మండలానికి ఒక ఎంపీపీగా తన భార్య, నేను టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తున్నామని ఆయన అన్నారు. తాము విలువలతో కూడిన మనుషులమని మంచి వ్యక్తిత్వంతో ముందుకు పోతున్నామని, మా జీవితం ప్రజాసేవకే అంతిమని ఆయన తెలిపారు. పార్టీ అధిష్టానం చెప్పిన పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మండల వ్యవహారాల ఇంచార్జీగా శ్రీనివాస్‌రెడ్డి

### ఉత్తర్వులు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్

*ములుగు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :*



ములుగు నియోజకవర్గ సంస్థాగత నిరా ్మణంలో భాగంగా ములుగు మండలానికి చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ, జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు మండల పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో అతనికి సహకరించాలని సూచించారు. పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు.త కాగా తనపై ఎంతో నమ్మకంతో పార్టీ మండల వ్యవహారాల ఇంచార్జీగా నియమించిన జడ్పీ చైర ్మన్‌కు అందుకు సహకరించిన టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ దుర్గామాత మహాలక్ష్మీ అవతారం

### అన్నదానం చేసిన ప్రధానోపాధ్యాయులు మోహన్ లాల్

*ములుగు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :*

శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారిని మహాలక్ష్మి అవతారంగా అలంకరిచించి అర్చించారు. ఈ అమ్మకు పూజిస్తే ఆ ఇంట్లో అష్టైశ్వర్యాలు కొలువై ఉంటాయని ప్రధాన అర్చకులు డా. సముద్రాల శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గామాత సన్నిధిలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు పోరిక మోహన్‌లాల్ భక్తులకు మహాన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు భక్తులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు బండారు మోహన్ కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, సభ్యులు దొంతి వాసుదేవ రెడ్డి, అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, మేడికొండ వెంకట్ రెడ్డి, చింతలపూడి కొండా రెడ్డి, నగరపు రమేష్, మందల విజయ్ కుమార్ రెడ్డి, ఇమ్మడి రాకేష్ యాదవ్, దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, కట్ట సాయికుమార్, ప్రవీణ, నాగసాయి, మోహన్ లాల్ కుటుంబ సభ్యులు కౌసల్య, హిమ బిందు, హిమ మాధుర్ పాల్గొన్నారు.



## రిజర్వేషన్ పెంపు చారిత్రాత్మక నిర్ణయం

### మండల అధ్యక్షుడు గంపా రాంబాబు

*వెంకటాపురం(నూగూరు),అక్టోబర్01,ప్రభాతవార్త:*

మండల కేద్రంలోని స్దానిక అర్అండ్‌బి అతిధి నివాసం అవరణలో మండల టిఆర్ఎస్ అద్వర్యంలో శనివారంనాడు కేసిఆర్ చిత్రపటానికి



పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా మండల అద్యక్షుడు గంపా రాంబాబు మాట్లాడుతూ ఈమద్యకాలంలో తెరాసా ప్రభుత్వం ఇచ్చిన హామి గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ పెంపు పట్ల నిన్న దాని సంబందించిన జివో ప్రభుత్వం విడుదల చేయడం పట్ల అయన హర్షం వ్యక్తం చేశారు గిరిజనులకు రిజర్వేషన్ పెంపు చారిత్రాత్మక నిర్ణయం అని ఈనిర్ణయంతో అన్ని కోటాల్లో లబ్ది చేకురడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు.తెరాసా ప్రభుత్వంలోనే అన్ని సంక్షమ పధకాలు పూర్తిస్దాయిలో ప్రజలకు అందడంతోపాటు అన్ని వర్గాలు న్యాయం జరుగుతుంది అన్నారు ఈకార్యక్రమంలో జెడ్‌పిటీసి పాయం రమణ,కార్యదర్శి పిలారిశెట్టి మురళి,అదికారప్రతినిధి డర్రా దామోదర్, సర్పంచ్‌లు సూరిబాబు,సమ్మయ్య,ఎంపీటిసి సాంబశివరావు,ఉపాద్యక్షుడు గాందెర్ల నాగేశ్వరావు,నాయకులు బాలసాని వేణుగోపాల్,మద్దుకూరి ప్రసాద్,తదితరులు పాల్గోన్నారు.

## ఆసరా పెన్షన్‌లు పంపిణీ చేసిన సర్పంచ్

### హాజరైన ఎంపీడీఓ ఇక్బాల్

**ములుగు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలో నూతన ఆసరా పింఛన్‌లు శనివారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ హట్కర్ కల్పన రూప్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు రూపొంది స్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదా రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కోటేశ్వర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## శాంతియుత కార్యక్రమాలను ప్రభుత్వం అడ్డుకోవడం మూర్ఖత్వం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి

*ములుగు టౌన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి ములుగు పోలీస్ స్టేషన్‌కు



తరలించగా వారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లంపల్లి మండల సాధన ప్రజల చిరకాలవాంచగా ఉన్న మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం ద్వారా తమ ఆకాంక్షను తెలియజేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.సాధన సమితి నాయకులు శాంతియుత పద్దతిలో నిరనలు చేపట్టిన ఉద్యమకారులను అర్ధరాత్రి అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదన్నారు.హామి ఇచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినప్పటికీ పట్టించుకోకుండా స్థానిక ప్రజా ప్రతినిధులు హాయిగా ఉంటే మండలం కోసం నినదించే ఉద్యమకారులను కేసీఆర్ పర్యటన సందర్భంగా అక్రమంగా అరెస్ట్ చేయడం, మిగతా వారికి పోన్లు చేసి ఇబ్బంది పెట్టడం, మెడికల్ ఎమర్జెన్సీ ఉన్నప్పటీ పట్టించు కోకుండా అన్యాయంగా స్టేషన్‌కు తరలించి మానసికంగా వేధించడం పద్దతి కాదని అన్నారు. దీనిపై మాటిచ్చిన సర్పంచ్, ఎంపిటీసీలు మౌనంగా ఉండ టం మొక్కుబడి కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటన్నారు.అక్రమంగా అరెస్ట్ చేసిన వారిలో సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, ఎడ్ల అనిల్ రెడ్డి, పొనుగంటి రవి, జింక వేణు, కొంగరి నరేందర్, శేఖర్‌లు ఉన్నారు.

## నేతకాని కులస్తులకు ఎస్టీలతో సమానంగా హక్కులు కల్పించాలి

### సమతా సైనికాదళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్

*ములుగు టౌన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

ఏజెన్సీ ఎస్సీలకు ఎస్టీలతో సమానంగా హక్కులు కల్పించాలని నేతకాని కులస్తులను ఏజెన్సీ వాసులుగా గుర్తించి ఎస్టీలతో పాటు సమానంగా హక్కులు కల్పించాలని సమతా సైనికాధళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ గణేష్‌కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఏజెన్సీ ప్రాంతంలో నేతకాని దళిత గిరిజనులు కలిసి మెలిసి జీవిస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దళితబంధు పథకంపై కొన్ని గిరిజన సంఘాలు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం దళిత సమాజాన్ని తీవ్రంగా కలిచి వేసిందన్నారు. నేతకాని కులస్తులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్ధికంగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.ఏజెన్సీ చట్టాలను దళితులు ఏనాడు వ్యతిరేకించలేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర భ్రుత్వాలు 5వ, 6వ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉన్న దళితుల జీవన పరిస్థితులపై అధ్యయనం చేసి ఎస్టీలకు, ఎస్సీలకు సమాన హక్కులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతి,సమతా సైనికాధళ్ నాయకులు దుర్గం విశ్వనాథ్, నవీన్ దుర్గం ప్రకాష్, కావేరి బాబు, పాల్గొన్నారు.



# పరేడ్‌తోనే మంచి క్రమశిక్షణ అలవరుతుంది

- జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



**మహబూబాబాద్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే పోలీస్ పరేడ్‌తో మంచి క్రమశిక్షణ అలవరుతుందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏఆర్ డిఎస్పీ సదానందం ఆధ్వర్యంలో పరేడ్ కమాండర్‌గా ఆర్ఐ నర్సయ్య, పోలీస్ సిబ్బందిచే పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది, నిధులు నిర్వహించేటప్పుడు పూర్తి యూనిఫాంలో ఉండి విధులు నిర్వహించాలన్నారు. పరేడ్ చేయడం వలన క్రమశిక్షణ, మంచి వ్యక్తిత్వం, ఓపిక పెరుగుతుందని, ఎటువంటి పరిస్థితులలోనైనా ఉండే విధంగా శక్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికతో వృద్ధాప్యాన్ని జయించాలి

- జిల్లా అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్ - డీఆర్వో కూతాటి రమాదేవి



**ములుగు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** ముందస్తు ప్రణాళికతో వృద్ధాప్యాన్ని జయించవచ్చునని జిల్లా అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళలు, పిల్లలు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత అధ్యక్షతన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన అడిషనల్ కలెక్టర్‌తో పాటు డీఆర్వో కె. రమాదేవి మాల్గొని మాట్లాడారు. అత్యదిక జనాభా ఉన్న మన దేశంలో యువత ఎక్కువ ఉందని, ఆ యువత వయో వృద్ధులుగా ఉండే దేశం కూడా మనదేనని తెలిపారు. వృద్దులకు ఆర్దిక స్థిరత్వం ముఖ్యమైనదని కష్టపడే వయసులో ఉన్నప్పుడు పొదుపు చేసుకోవడం వల్ల వారి అవసరాలు తీర్చుకోవడానికి ఆర్దిక పొదుపు ఉపయోగపడుతుందని అన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం వయోవృద్ధుల హోం నెలకొల్పడం జరుగుతుందని తెలిపారు. వృద్ధుల సంక్షేమం కోసం 2007 లో చట్టం వచ్చిందని 2011 నుండి అమలు జరుగుతుందని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పట్ల ప్రతి ఒక్క కొడుకు, కూతురు బాధ్యతగా వ్యవహరించాలని వారు సూచించారు. కాగా ఈ సందర్భంగా కస్తూరి బాయ్ వృద్ధాప్య అశ్రమం నిర్వహిస్తున్న కొమరగిరి సామ్రాజ్యం, కేశవాపూర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సారయ్య, బాసాని రామ్మూర్తి, శ్యామల నాయక్, చింతం రాయమల్లు, మునియ్ ఖాన్, కందకట్ల సారయ్య, నంద సమ్ములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ గిరిజనుల ఆరాధ్య దైవం



**నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** సిఎం కేసిఆర్ గిరిజనులకు ఆరాధ్య దైవమని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావు, నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ పేద, బడుగు, బలహీణ వర్గాలకు అపద్బాంధవుడిగా నిలుస్తున్నారన్నారు. 10 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేసిఆర్, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలపై పాలాభిషేకం నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోలియానాయక్, భూక్య జగన్‌నాయక్, జాటోతు సదర్‌లాల్, బోడ బద్దునాయక్, శ్రీనివాస్‌నాయక్, కళ్యాణ్, సుభాష్, విజేందర్, రమేష్, చెన్నారావుపేట జడ్పిటిసి పత్తినాయక్, జాటోతు తిరుపతినాయక్, చాంద తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కారు సర్వీసింగ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే సీతక్క



**ఏటూరు నాగారం, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎక్స్‌ప్రెస్ కార్ వాష్ సెంటర్‌ను ములుగు ఎమ్మెల్యే సీతక్క శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న ఏటూర్‌నాగారం ప్రాంతంలో యువత ఉపాధి కోసం స్వశక్తితో జీవనోపాధి కల్పించుకొని ఈ ప్రాంత వాసులకు సేవలందించడం అభినందిచడం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, చిట మట రఘు, గుడ్ల దేవేంధర్, సర్వ వెంకయ్య, అ క్షత్, సాయి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రావణవధకు సిద్ధమవుతున్న కటౌట్లు

**గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పర్వదినంరోజు రావణాసుర సంహార కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. దసరా వేడుకకు వన్నె తెచ్చే ఈ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా దాదాపు అన్ని గ్రామాల్లో పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. రావణ సంహార కార్యక్రమానికి అవసరమైన భారీ కటౌట్ల తయారీ ఇందులో ప్రధాన భూమిక పోషించే అంశం. దసరా వేడుకకు పదహేను రోజుల ముందు నుండే కటౌట్లు తయారు చేసే పనిలో నిమగ్నమవుతారు. వెదురు, న్యూస్‌పేపర్, కలర్స్ ఉపయోగించి తయారు చేసే కటౌట్ల కొరకు గూడూరులో ఒక ప్రతే ్యక బృందమే పని చేస్తున్నది. స్థానికుడు పగిడిపాల దేవేందర్ గత కొన్ని సంవత్సరాలుగా కటౌట్ల తయారీ వ్యాపకాన్ని కొనసాగిస్తునా ్నడు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా గూడూరులో హిందూ ఉత్సవసమితి, గ్రామపంచాయతీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న దసరా వేడుకలకు కూడా రావణాసురుడి కటౌట్‌ను తయారు చేస్తున్నారు. సుమారు 48 అడుగుల భారీ కటౌట్‌ను సిద్ధం చేస్తున్నారు. గూడూరులో నిర్వహించే కార్యక్రమానికి కాకుండా చుట్టు పక్కల మండలాలకు చెందిన నిర్వాహకులు కూడా ఇక్కడి నుండే రావణాసురుడి కటౌట్లు తరలిస్తారు. కటౌట్లు అన్ని 25 అడుగుల ఎత్తుతో తయారు చేసు ్తండగా గూడూరుకు సంబంధించి మాత్రం భారీ కటౌట్ తయారు చేస్తున్నట్లు దేవేందర్ తెలిపాడు. పది తలలతో, చేతిలో గదతో ఉండే ఈ కటౌట్స్ ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారు. ఈనెల 5న దసరా పర్వదినం సందర్భంగా గూడూరులోని అంగడి మైదానంలో రావణాసుర సంహార వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున ్నట్లు సర్పంచ్



# నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతాం

- గ్రామస్తుల అభిప్రాయానికి వ్యతిరేఖంగా ఇనుగుర్తిలో చేర్చారు

**నెల్లికుదురు మండలాన్ని వీడేదిలేదు :** ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్ రావు



నెల్లికుదురు, అక్టొబర్ 1, ప్రభాతవార్త: నెల్లికుదురు మండలంలోని మా మేచరాజుపెల్లి గ్రామాని ్న బలవంతంగా కొందరు స్వార్ధపరుల ప్రయోజనాల కోసం, గ్రామస్తుల అభిప్రాయానికి వ్యతిరేఖంగా ఇనుగుర్తిలో చేర్చారని, మేము ముమ్మాటికి నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతామని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మేచరాజుపెల్లి గ్రామానికి చెందిన వందలాది మంది స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ కొనసాగించి 'ఇనుగుర్తి వద్దు, నెల్లికుదురు ముద్దు' అనే నినాదాలను చేసి తహశీల్దార్ యోగీశ్వర్‌రావుకు ఎంపిపి నేతృత్వంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు మాట్లాడుతూ... ఇటీవలే కొత్తమండలంగా ఏర్పాటు చేసిన ఇనుగుర్తి మండలంలో ముమ్మాటికి మేచరాజుపెల్లి గ్రామాని ్న కలుపొద్దని స్పష్టంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. గతంలో మేచరాజుపెల్లి గ్రామాన్ని ఇనుగుర్తిలో చేర్చోద్దని మేజారిటీ గ్రామప్రజల తరుపున మేజారిటి వార్డు సభ్యులు, సర్పంచ్ అధ్యక్షతన కార్యదర్శి నేతృత్వంలో అత్యవసర సమావేశమై తీర్మాణం చేసి నివేదికను ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. మేజారిటి గ్రామప్రజలు వద్దంటున్న ఇనుగుర్తి మండలంలో చేర్చి ప్రజలకు ఇబ్బందులకు గురిచేయోద్దన్నారు. ఇనుగుర్తి మండలం ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదన్నారు. కానీ మా గ్రామాన్ని మాత్రం ఇనుగుర్తిలో కలుపొద్దంటున్నామన్నారు. మా గ్రామం లేకుండా మీరు ఇనుగుర్తి మండలంను ఏర్పాటు చేసుకుంటే మాకు అభ్యంతరం లేదన్నారు. మా గ్రామాన్ని నెల్లికుదురు మండలంలో కొనసాగించే వరకు మా నిరసనలు ఆగవన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎల్తూరి వెంకటమ్మ, పెద్దతండ సర్పంచ్ బాదావత్ పరమేష్‌నాయక్, మేచరాజుపెల్లి ఉప సర్పంచ్ పెదగాని సుగుణమ్మ, మాజీ ఎంపిటీసి, ప్రస్తుత వార్డు సభ్యులు దేగల వెంకన్న, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొత్తూరి విజయ్‌కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ కోటగిరి రమేష్‌గౌడ్, నాయకులు, గ్రామస్తులు పెదగాని రమేష్, ఎల్తూరి శ్రీనివాస్, కందికొండ రమేష్, రాపాక అనీల్, రాజు, ఆలేటి యాకాంబ్రం, జెర్రిపోతుల అనీల్, కుమారస్వామిలతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. కాగ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ తొర్రూరు సిఐ ఎంబడి సత్యనారాయణ నేతృత్వంలో నెల్లికుదురు ఎస్సై జితేందర్ సారద్యంలో తొర్రూరు, పెద్దవంగర, దంతాలపెల్లి, నర్సింహులపేట ఎస్సైలు సతీష్ రాజు, రియాజ్‌పాషా, జగదీష్, మంగిలాల్‌లతో పాటు ఏఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణాన్ని పరిశీలించిన సీఎం కేసీఆర్

**-పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు**

**పోచమ్మమైదానం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 2వేల పడకలతో 24 అంతస్తుల్లో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం కే. చంద్రశేఖర్ రావు. శనివారం వరంగల్ జిల్లా కేంద్రం సమీపంలోని ములుగు క్రాస్ రోడ్డు వద్ద ప్రతిమ రిలీఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఆయన సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ జిల్లా అభివృద్ధిలో భాగంగా హైదరాబాద్ నగరంలోని ఆస్పత్రులకు ధీటుగా వరంగల్ నగరంలో 2వేల పడకలతో 24 అంతస్తుల్లో సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణమవుతుందని ప్రజలకు ఉపయోగపడేలా హైదరాబాద్ నగరాన్ని మరపించేలా ఆధునిక సౌకర్యాలతో ప్రజలకు ఏ రకమైన జబ్బు వచ్చినా, ఏదైనా ప్రమాదం జరిగినా ఆపత్కాలంలో ఒక నిమిషంలోనే ఆ వ్యక్తి ఆరోగ్యపరిస్థితి పూర్తిగా తెలుసుకునే అత్యాధునిక పరికరాలతో ఆస్పత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అంతేకాకుండా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఈ హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్టులు పూర్తయితే ఏ వ్యక్తికి ఏ రకమైన ఆరోగ్య సమస్య వచ్చినా నిమిషంలోనే





వారి ఆరోగ్య స్థితి తెలుసుకోవచ్చని ఇందులో భాగంగానే వరంగల్‌తో పాటు, పరిసర కరీంనగర్, ఖమ్మం జిల్లాల ప్రజల కోసం హైదరాబాద్‌ను మించిన 2వేల పడకలతో 24 అంతస్థుల్లో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణమవుతుందని వరంగల్ జిల్లా ప్రజలు హైదరాబాద్‌కు వెళ్లడం కాదు హైదరాబాద్ ప్రజలు వరంగల్‌కు వచ్చేలా ఈ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యంగా సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ మంత్రులు దీనిని త్వరగా పూర్తి చేయించి వరంగల్‌లోనే తెలంగాణ రాష్ట్ర హెల్త్ యూనివర్సిటీని కూడా నిర్మించి మన పురోగమనం ముందుకు సాగాలంటే సమాజం చైతన్యవంతంగా ఉండాలని మేధావులు ముందుండి ప్రజలను చైతన్యవంతులను చేసి నవ సమాజ నిర్మాణానికి, నవ భారత నిర్మానానికి కూడా మీరంతా కలిసికట్టుగా అడుగులు ముందుకు వేయాలని కోరుకుంటూ మీ అందరికీ సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్, దీవకొండ దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, పసునూరి దయాకర్, ప్రతిమ గ్రూప్ సంస్థల చైర్మన్ బోయినపల్లి శ్రీనివాస్ రావు, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, మధుసూదనాచారి, బస్వరాజు సారయ్య,డాక్టర్ బండా ప్రకాశ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ కుమార్, పాడికౌశిక్ రెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేస్, వొడితెల సతీష్‌కుమార్, నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, డాక్టర్ టి. రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కార్పొరేషన్ల చైర్మన్లు మెట్టు శ్రీనివాస్, కే.వాసుదేవ రెడ్డి, బొల్లం సతీష్ కుమార్, వై.సతీష్ రెడ్డి, బండా శ్రీనివాస్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ గోపి, సీపీ తరుణ్‌జోషి, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ప్రావీణ్య, ప్రతీమ హాస్పటల్స్ డైరెక్టర్లు డాక్టర్ ప్రతీక్, డాక్టర్ హరిణీ, డాక్టర్ రమేష్, డాక్టర్ అవినాష్, డాక్టర్ రాహుల్, పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.






## బతుకమ్మ సంబరాల్లో పివి కూతురు వాణి దేవి

**భీమదేవరపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

ముల్కనూర్ ఎస్ఆర్టి కళాశాల బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్సీ వాణిదేవి పాల్గొన్నారు. శనివారం ఎస్ఆర్టీ కళాశాల ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాల్లో ప్రముఖ తెలంగాణ గాయకురాలు తేలు విజయ బతుకమ్మ పాటలతో పాడగా కళాశాల యజమానురాలు మాజీ ప్రధానీ పీవీ కూతురు ఎమ్మెల్సీ వాణిదేవి కళాశాల విద్యార్థులతో పాటు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏదులాపురం మొగిలి హరికృష్ణ, రాంబాబు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు

**నడికూడ,ప్రభాతవార్త:**



బతుకమ్మ పండగ సందర్భంగా నడికూడ మండలంలోని గ్రామాల్లో సర్పంచ్‌లు బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు.నడికూడ మండలంలోని సర్పంచ్ ఊర రవిందర్‌రావు,చర్లపల్లి సర్పంచ్ చాడా తిరుపతిరెడ్డి బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం కోసం స్థలాలు పరిశీలించి చదును చేసి కావల్సిన ఏర్పాట్లు చేస్తున్నారు.అదేవిదంగా మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా ఆయా గ్రామాల సర్పంచ్‌లు బతుకమ్మ వేడుకల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఆడపడుచులుబతుకమ్మ వేడుకల్లో పాల్గొనాలని వారు కోరారు.



## బతుకమ్మ దసరా పండగ వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ఖిలావరంగల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

శివానగర్ బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ దసరా ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శివానగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి సోమిశెట్టి ప్రవీణ్, శివానగర్ బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మర్రి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గడ్డం సుధాకర్, మంద మహేందర్, తోట శ్రీనివాస్, దౌలతు రవి, కానుగంటి స్వామి, కర్నాల సత్యం, జన్ను సునీల్, తుంగ నర్సింగం, వడగం అనీల్ ,నీలం నవీన్, దశరథం, టీఆర్ఎస్ నాయకులు పగడాల సతీష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మీ బంగారు కానుక

**-ఎమ్మెల్యే ధర్మారెడ్డి**

**సంగెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ బడుగు బలహీన వర్గాల పేద కుటుంబాలకు బంగారుకానుక లాంటిదని పరకాల ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి ఉఠంకించారు. షాదీముబాకర్ కళ్యాణలక్ష్మీ ద్వారా మంజూరైన రూ. 30లక్షల 4వేల 480ల విలువగల చెక్కులను ఎమ్మెల్యే ధర్మారెడ్డి తమ నివాసంలో శనివారం సంగెం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివాహిత ఆడపడుచుల కుటుంబాల లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, దేశంలోనే కనిపించని మహోన్నతమైన పథకాలన్నారు. నేటి రోజుల్లో ఆడపిల్లలు తల్లిదండ్రులు పెళ్లి అంటేనే త్రికరణ సందిగ్ధంతో భాదపడుతుంటారని వారి బాధను గుర్తించిన కేసీఆర్ ఒక బంగారులాంటి కానుకగా లక్ష రూపాయల పై ఇస్తు వారిలో ఆనందాన్ని కల్పిస్తున్న ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన కొనియాడారు. రాబోయే రోజులోలన



కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్, ద్వారా వచ్చే ఆర్థిక సహాయం మరింత పెంచే ఆలోచన ఉందని అందుకు కేసీఆర్‌కు మీరంతా అండగా నిలబడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో సంగంఎ మండల జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పి. సారంగపాణి, మండల రైతు సమితి అధ్యక్షులు కందకట్ల నరహారీ, వరంగల్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రంగరాజు నర్సింహస్వామి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పులుగూరు సాగర్ రెడ్డి, సోమ్లాతండా గ్రామసర్పంచ్ గుగులోతు మంగ్యానాయక్, ఆయాగ్రామాల సర్పంచ్‌లు బిచ్యానాయక్, గుగులోతు రవి, కక్కెర్ల స్వామి, గన్ను శారద సంపత్ పటేల్, దొనికన రమాశ్రీనివాస్, సంగెం గ్రామ ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**పోచమ్మమైదానం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

విద్య, ఉద్యోగ రంగాల్లో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)లకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు పెంచుతామన్న హామీని అమలుచేస్తున్న ప్రభుత్వం శుక్రవారం జీఓఎంఎస్ నెం. 33ను జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బల్దియాలో విధులునిర్వహిస్తున్న షెడ్యూల్డ్ తెగలకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది శనివారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్‌చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, జే.ఏ.సీ అధ్యక్షులు గౌరీ శంకర్, రిజర్వేషన్ల పెంపు పై ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బల్దియా ట్రస్తా అధ్యక్షులు బాబు నాయక్ మాట్లాడుతూ జనాభా దమాషా ప్రకారం ఎస్టీలకు 10% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం వల్ల రాష్ట్రంలోని గిరిజనులకు శనివారం నుంచి కొత్త రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయని ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచుతామన్న హామీకి కట్టుబడి కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తొలి నాళ్లలలో ప్రకటించిననేపథ్యంలో అట్టి హామీని నెరవేర్చుడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగిందని సెప్టెంబర్ 17న ఆదివాసీ, బంజార భవనాలు ప్రారంభించిన తరుణంలో ఈ అంశంపై మరోసారి స్పష్టతను ఇచ్చి హామీని అమలు చేయడం ఎంతో అభినందనీయమని కొనియా డారు. కార్యక్రమంలో మెప్మా పిడి భద్రునాయక్, సాని టరీ ఇన్స్పెక్టర్ భీమయ్య, టీపీబీఓ రాజునాయక్, బుక



య విజయ్ నాయక్, బాలాజీ, జేఏసీ కార్యవర్గ సభ్యులు రాజారపు భాస్కర్, మోరే రమేష్, నవీన్, మహిళ సిబ్బంది మాధురి, భాగ్యలక్ష్మి, లలిత పాల్గొన్నారు.

## సర్వోదయ యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండంలోని నర్సక్కపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ గార్డియన్ కమిటి గ్రామ సర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డి ఆద్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. అలాగే నడికూడ మండల కేంద్రంలో అంగన్వాడి సూపర్‌వైజర్ కవిత ఆద్వర్యంలో రైతు వేదిక ఆవరణలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో సర్వోదయ సంస్థ నుండి చాపర్తి రవిందర్,సిసి శ్రీలత,గార్డియన్ కమిటి మెంబర్లు,అంగన్వాడి టీచర్లు,ఆశా వర ్కర్లు మహిళా సంఘాలు,నడికూడ మండల కేంద్రంలో అంగన్వాడి టీచర్లు నారగాని అనిత, సంపూర్ణ, వినోద, కళావతి, లక్ష్మి, రజిత, పూలారాణి పాల్గొన్నారు.

## బతుకమ్మకోసం స్థలం పరిశీలించిన సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి

**ఎల్కతుర్తి, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరగబోయే బతుకమ్మ పండగను పురస్కరించుకొని గ్రామస్థులకు సౌకర్యం కోసం స్థలంను పరిశీలించి చదును చేసినట్లు ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎలక్ట్రికల్ లైటింగ్ స్టేజ్ లాంటిది ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిరంజన్ రెడ్డి మండల పార్టీ టీఆర్ఎస్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ వెంకటేష్ యాదవ్ అల్లం రాజు గ్రామ అధ్యక్షులు జనగాని రాజు కోరే రాజు కుమార్ చింతలపల్లి మాజీ సర్పంచ్




# ఎమ్మెల్యే ఆరూరి రమేష్ దిష్టిబొమ్మ దగ్ధం

*రఘునాథపల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త:*

రఘునాథపల్లి మండల ఇన్‌చార్జి సురేందర్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ దిషిబొమ్మ దగ్ధంచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహజన సోషలిస్టు పార్టీజనగామ జిల్లా కో ఇన్‌చార్జి జేరిపోతుల సుధాకర్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లికుమార్ పాల్గొని మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఒక దళితుడు అయ్యి ఉండి ఇతర దళితుల భూములను తన అనుచరుల పేర, బినామీల పేర్లతో భూకబ్జాలకు పాల్పడుతున్నాడని, కాబట్టి తనను ఎమ్మెల్యే పదవినుంచి పార్టీపదవి నుంచి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అమరవీరుల త్యాగాలను పక్కకు పెట్టి తెలంగాణ ఉద్యమంలో పనిచేయని వారు తెలంగాణ ద్రోహులు నేడు పదవులు అనుభవిస్తూ ధనార్జనే ధ్యేయంగా అక్రమాలకు పాల్పడుతూ భూకబ్జాలకు పాల్పడుతూ దళితుల భూములుకూడా ఆక్రమించు కుంటున్నారంటే వారు ప్రజాసేవ చేయడానికి ఎమ్మెల్యేలు కాలేదని ప్రజలను రాబంధుల్లా పీక్కుతినడానికి ఎమ్మెల్యేఅయ్యారని అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలకు రాబోవు ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహజన సోషలిస్టు పార్టీ జిల్లానాయకులు దర్శనాల రవి, జేరిపోతుల దేవస్వామి, బైరపాక నర్సింగరావు, ముసిపట్ల శంకర్, ఎంఎస్‌పీ మండల నాయకులు శాగ రవి, సింగపురం అఖిల్, కొయ్యడ భాస్కర్, కడారి విక్రమ్, కడారి అజయ్ పాల్గొన్నారు.

**- స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల అధికార ప్రతినిధి గోవిందు ఇసాక్ మాదిగ అధ్యక్షతన దళిత భూకబ్జాకోరు వర్ధన్నపేట ఎమ్మెల్యేఆరూరి రమేష్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జి మంద శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దళిత ఎమ్మెల్యే అయ్యి ఉండి దళితుల భూములను రక్షణ కల్పించాల్సింది పోయి దళితుల భూములే కబ్జా చేయడం తీవ్రంగా ఖండించారు. ఈవిషయంపై తగు విచారణ జరిపించి రమేష్‌ను ఎమ్మెల్యే పదవినుంచి తప్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లానాయకులు నలిమెల నాగరాజు, ఎంఎస్పీ మండల ఇన్‌చార్జి చాడ ఏలియా, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గాదె శ్రీధర్, ఉపాధ్యక్షులు నీరటి కరుణాకర్, జిల్లా దళిత నాయకులు గాదె రాములు, రాజు, కుమార్‌పాల్గొన్నారు.



## సీఎం పర్యటనకు వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్వాగత ఏర్పాట్లు

*లింగాలఘణపురం, అక్టోబరు 1, ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ హైదరాబాద్ నుంచి వరంగల్‌లో పర్యటనలో భాగంగా శనివారం హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్లుతున్న సందర్భంగా లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడి లింగాలఘణపురం మండలం



నెల్లుట్ల బైపాస్ నుంచి కళ్లెం బైపాస్ వరకు భారీగా స్వాగత ఏర్పాట్లను చేయించారు. రోడ్డుకు ఇరువైపులా పెద్దఎత్తున స్వాగత తోరణాలు ఏర్పాటుచేసి, పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలను తరలించారు. ఈసందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జడ్‌పటీసీ గుడివంశీధర్‌రెడ్డిని అభినందించారు. ఈకార్యక్రమంలో టీఆర్‌ఎస్‌మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, ఎంపీపీ చిట్లజయశ్రీ ఉపేందర్‌రెడ్డి, నియోజకవర్గ వర్ (్క) చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, దిశా కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దూసరి గణపతి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు అధికారులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

*జఫర్‌గడ్, అక్టోబరు 1, ప్రభాతవార్త:*

మండలంలోని హిమ్మత్‌నగర్, కోనాయిచలం జఫర్‌గడ్ మండలకేంద్రంలో బతుకమ్మచీరలను ఆసరా పింఛన్‌కార్డులను లబ్ధిదారులకు సర్పంచ్‌లు ఎంపీటీసీలు కలిసి పంపిణీ చేశారు. జఫర్‌గడ్ మండలకేంద్రంలో గ్రామపంచాయతీ వద్ద గ్రామసర్పంచ్ నర్సింగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీటీసీలు జ్యోతి, రజిత, యాకయ్య, ఇల్లందుల స్రవంతి, మొగిలి అందచేశారు. ఈసందర్భంగా ఎంపీటీసీలు, సర్పంచ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంకోసం చేసిన తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ భాగమైందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తాటికాయల అశోక్, సొంటిరెడ్డి సంపత్‌రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నర్సింగం, ఉపసర్పంచ్ లత యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు కుల్లరాజు, సింగారపు శ్రీధర్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఆకారపు యాకయ్య పాల్గొన్నారు.



## రైతాంగం వివక్షత చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

*జఫర్‌గడ్, అక్టోబరు 1, ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగంపట్ల సవతి తల్లి ప్రేమ చూపుతున్నాయని తెలంగాణ రైతుసంఘం జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. శనివారం జఫర్‌గడ్ మండలకేంద్రంలో రైతుసంఘం మండల మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలన్నారు. రైతుపండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దీంతో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపార దగ్గర అప్పుతెచ్చి పంట పెట్టుబడి పెడితే గిట్టుబాటు ధర రాక తెచ్చిన అప్పులకు వడ్డీకట్టలేని స్థితిలో రైతులు ఉన్నారని వారు తెలిపారు. రైతుల పాతరుణాలు వెంటనే రద్దుచేయాలని అన్నారు. యాసంగిలో రైతులు పండించిన పంటలకు ఐకేపీ ద్వారా కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల స్టార్టర్లకు మీటర్లు పెడతామని ప్రచారం చేస్తూ రైతులను ఆందోళనకు గురిచేస్తుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనియెడల రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించిపెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.అనంతరం రైతుసంఘం నూతన మండల కమటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బుల్లెదూడయ్య, అధ్యక్షులుగా పిన్నింటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా నక్క యాకయ్య, ఉపాధ్యక్షులుగా నీరటికొమురయ్య, కొండబోయిన అంజయ్య, మేకల మహేష్, సహాయకార్యదర్శిగా వడ్లకొండ రాజు, ఎండి.శంషొద్దీన్, ఎర్ర రవిసభ్యులుగా చిన్నరాములు, జే.శ్రీను, చాగ యాదగిరి ఎన్నికయ్యారు.



## సీఎం కేసీఆర్‌కు అభివాదం చేసిన నాయకులు

*రఘునాథపల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త:*

హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంగా వరంగల్‌కు వెళ్లుతున్న సీఎం కేసీఆర్‌కు రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఖిలాషాపురం క్రాస్ రోడ్డు వద్ద టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద టీఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గొరిగె రవి, మండల సమన్వయ కర్తలు నామాల బుచ్చయ్య, మద్దపల్లి సునీత, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్, వర్కింగ్‌ప్రెసిడెంట్ శాగ సురేష్, ప్రధాన కార్యదర్శి నర్ర అశోక్, బీసీసెల్ మండల అధ్యక్షులు కేమిడి రాజు, ఎస్సీసెల్ మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి మల్లేశ్, కందుకూరి రాజు, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాటికొండ వెంకటేశ్‌యాదవ్, మండల కోశాధికారి శివరాత్రి రాజు, మేకల మురళి, జోగుశ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వేపకాయల బతుకమ్మ వేడుకలు

*జనగామ టౌన్, అక్టోబరు 1, ప్రభాతవార్త:*

బతుకమ్మ వేడుకల్లోభాగంగా ఏడవ రోజు శనివారం బతుకమ్మ కుంటలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు అధికారులు, సిబ్బంది బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏడవ రోజు వివిధ రకాల పుష్పాలతో అద్భుతంగా అలంకరించిన వేపకాయల బతుకమ్మ వేడుకలను మహిళా ఉపాధ్యాయులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి తరించారు.తమ టపాటలతో బతుకమ్మను మైమరిపించారు. అనంతరం కొబ్బరి కాయలు కొట్టి అమ్మవారి ఆశీర్వచనం పొందారు. సాయంత్రం మహిళలు తెచ్చిన ప్రసాదాలను అందరికి పంచారు. అనంతరం మహిళలందరు వారివారి బతుకమ్మలతో వెళ్లి బతుకమ్మ కుంటలో నీళ్లలో నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ప్రథమ బహుమతి జనగామ కేజీబీవీ, ద్వితీయ బహుమతి విద్యాశాఖ అధికారులు సిబ్బంది, తృతీయ బహుమతి బతుకమ్మలకు ఎంపికైన వ్యాయామా ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి రాము, రెండవ వార్డు కౌన్సిలర్ అనిత పాల్గొని అందచేశారు. అనంతరం మహిళలందరికి విద్యాశాఖ సిబ్బంది వాయినాలను అందచేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కె.రాము, జిల్లా అధికారులు లత, జయంతి, వినోద్‌కుమార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## సొసైటీ బలోపేతానికి కృషి

**-పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్**

*మహాముత్తారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త*



సహకార పరపతి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్ అన్నారు. శనివారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ..పరపతి సంఘం అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరపతి సంఘం రుణాల రికవరీ 82శాతం పూర్తయినట్లు ఆయన తెలిపారు. అర్హత కలిగిన పట్టాదారులకు పరపతి సంఘ ద్వారా రుణాలను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. బంగారు ఆభరణాలపై లబ్దిదారులకు రుణాలను సుమారు రూ.2కోట్లను అందజేసినట్లు తెలిపారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించి తమ వడ్డీని తగ్గించుకోవాలని రైతులకు చైర్మన్ సూచించారు. అన్ని రకాల పిండి బస్తాలు సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు నేరుగా అందజేయడం జరుగుతుందని, కావున రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ద్విచక్ర వాహనాలను అర్హత కలిగిన వారికి అందిస్తున్నామని అన్నారు.

## మంజూరైన ఫెన్షన్‌లకు డబ్బులు అందజేయాలి

*మహాముత్తారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ మహాముత్తారం మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడువలి ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన ఫెన్షన్‌దారులకు ఇప్పటి వరకు డబ్బులు జమ కావడం లేదని కోరుతూ తాసీల్దార్ సమ్మయ్యకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. మంజూరైన ఫెన్షన్‌దారులకు తక్షణమే ఫెన్షన్ డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గద్దం రాజబాబు, ఎస్సీసెల్ అధ్యక్షుడు అనుప వెంకటయ్య, కో-ఆప్షన్ సభ్యులు నజీర్ ఖాన్, గుండాల మహేందర్, కొండగోర్ల అశోక్, యువజన నాయకులు పక్కల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ పట్ల సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు

**-ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు అజ్మీర పూల్‌సింగ్ నాయక్**

*మహాముత్తారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త*



గిరిజనుల కోసన 10శాతం రిజర్వేషన్ కల్పించిన సిఎం కేసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, ఎస్టీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్ అజ్మీర పూల్‌సింగ్ నాయక్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. జీఓను ఇస్తామని మాటకు కట్టుబడి జీఓ నెంబర్‌ను జారీ చేశారని తెలిపారు. దీంతో గిరిజనులు ఆనందంలో మునిగిపోయారన్నారు. పోడు భూముల పట్టాల కోసం సర్క్యులర్ జారీ చేయడం, గిరిజన బంధు ప్రకటించడం పట్ల గిరిజనులపై ఉన్న ప్రేమను కేసిఆర్ చాటుకున్నారని తెలిపారు. గిరిజన బంధు ద్వారా రాష్ట్రంలో ఉన్న 50లఓల మంది గిరిజన జాతికి న్యాయం చేకూరుతుందని పూల్‌సింగ్ నాయక్ పేర్కొన్నారు.

## రైతుబంధు మండల అధ్యక్షునిగా మార్క రాము గౌడ్

*మహాముత్తారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త*



రైతు బంధు సమితి మహాముత్తారం మండల అధ్యక్షునిగా మార్క రాము గౌడ్‌ను నియమిస్తూ టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఉత్తర్వులు జారీ చేసినట్లు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు నియామక ఉత్తర్వులను అందజేసినట్లు వారు ప్రకటించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, సింగిల్ విండో చైర్మన్ సోమ శాంత కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, చీకట్ల లింగయ్య తదితరులు ఉన్నారు.

## విఆర్ఏలకు కాంగ్రెస్ నాయకుల సంఘీభావం

*మహాముత్తారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త*

గత 100 రోజులుగా మహాముత్తారం మండలకేంద్రంలో విఆర్ఏలు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న కానీ ప్రభుత్వానికి ఇసుమంత కూడా పట్టింపే లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి అన్నారు. ఈమేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి విఆర్ఏలకు సంఘీభావం ప్రకటించారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతునిస్తుందని ప్రకటించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గద్దం రాజబాబు, ఎస్టీసెల్ అధ్యక్షుడు అనుప వెంకటి, కో-ఆప్షన్ సభ్యులు నజీర్ ఖాన్, గుండాల మహేందర్, కొండగోర్ల అశోక్, యువజన నాయకులు పక్కల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



## డిఎస్‌పిని కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

*కాటారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త*



ఇటీవల కాటారం నూతన డిఎస్‌పిగా బాధ్యతలు చేపటిటన గద్దం రామ్మోహన్ రెడ్డిని శనివారం ఆర్యవైశ్య సంఘం నాయకులు మార్యాద పూర్వకంగా కలుసుకున్నారు. డిఎస్పి పూలబోకేతో పాటు శాలువా కప్పి స్వాగతించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, అనంతుల రమేష్ బాబు, కలికోట శ్రీనివాస్, బచ్చు ప్రకాష్, కముటాల రవీందర్,దారం నగేష్ కుమార్, పవిత్రం శ్రీనివాస్, మద్ది మూర్తి, పదకంటి ప్రకాష్, అల్లాడి చంద్రమౌళి, ఓంప్రకాష్, బీరెల్లి రమేష్ పాల్గొన్నారు.

## సీఎంను కలసిన ఎమ్మెల్యే గండ్ర



*భూపాలపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

వరంగల్ పర్యటనకు శనివారం వచ్చిన సీఎం కేసిఆర్‌ను భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి వినోద్‌కుమార్ ప్రజలకు అందుబాటులో అత్యాధు నికంగా నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతిమ మెడికల్ కాలేజి, క్యాన్సర్ ఆసుపత్రిని సీఎం కేసిఆర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి కలిసి పలు సమస్యలను వివరించటం జరిగింది. ఆయన వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ పలువురు నాయకులు ఉన్నారు.

## తాత్కలిక సర్పంచ్‌గా ఆకుల రవీందర్

*చిట్యాల, అక్టోబర్ 1, ప్రభాతవార్త*

చిట్యాల తాత్కలిక సర్పంచ్‌గా మండలకేంద్రానికి చెందిన ఆకుల రవీందర్‌ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పని చేసిన తాత్కలిక సర్పంచ్ పుల్ల రజిత కొన్ని అనివార్య కారణాల వల్ల ఇటీవలే రాజీనామా చేవారు. ఆమె రాజీనామాను ఆమోదించిన అనంతరం వార్డు సభ్యుల తీర్మాణం మేరకు 9వ వార్డు సభ్యుడైన ఆకుల రవీందర్‌ను సర్పంచ్‌గా నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## శతాధిక వృద్దురాలికి సన్మానం

*మొగుళ్లపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త*

మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామంకు చెందిన శతాధిక వృద్దురాలు మునుకుంట్ల లచ్చమ్మను శనివారం తహసిల్దార్ సుమన్ ఘనంగా సన్మానం చేసి ప్రశంసా పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేందర్‌రెడ్డి, సర్పంచ్ బెల్లంకొండ మాదవిశ్యాంసుందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

కాటారం, అక్టోబర్ 01, ప్రభాతవార్త

గత 69 రోజులుగా నిరవధికంగా సమ్మె చేస్తున్న విఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని కాటారం మండల ఎంపిపి పంతకాని సమ్మయ్య డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరవధికంగా ధర్నా చేస్తున్న విఆర్‌ఏలకు తమ సంఘీభావంను ప్రకటించి మాట్లాడారు. విఆర్‌ఏలు తమ న్యాయ సమ్మతమైన డిమాండ్ల సాధన కోసం 69 రోజులుగా సమ్మె చేస్తుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. సీఎం కేసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోవటం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు తెప్పల దేవేందర్‌రెడ్డి, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు మహేష్ రవీందర్‌రావు, సర్పంచ్‌లు రఘురామ్, రవికుమార్, అశోక్, విఆర్‌ఏల జాక్



కో చైర్మన్ బందెల జితేందర్, బొడ్డు సతీష్, రమాదేవి, లక్ష్మయ్య, రాజశేఖర్, రాజేశ్వర్, సమ్మయ్య పాల్గొన్నారు.

## సీఎంకు సింగరేణి కార్మికుల బహిరంగ లేఖ

భూపాలపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త



సింగరేణి కార్మికులు తెలంగాణ రాష్ట్ర సీఎం కేసిఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. సింగరేణి కార్మికులకు 2017 ఎన్నికల సమయంలో సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీలను ఏ మేరకు పరిష్కరించారని ప్రశ్నిస్తూ లేఖ రాశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంపేటి రాజయ్య మాట్లాడారు. 2017 ఎన్నికల సమయంలో సీఎం కేసిఆర్ మారుపేర్లను మార్చుటకు చర్యలు తీసుకుంటామని, ఆదాయపు పన్ను నుండి గని కార్మికులకు మినహాయింపు ఇస్తామని, సింగరేణి కార్మికుల కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## బస్‌డిపోలో బతుకమ్మ వేడుకలు

భూపాలపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త



భూపాలపల్లి బస్‌డిపోలో శనివారం అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న ఆద్వర్యంలో మహిళా ఉద్యోగులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తంగేడు, ఇతర పూలతో అలంకరించిన బతుకమ్మను ఎంతో రమణీయంగా పేర్చిన మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆట, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వాణీ, వసుమతి, సునిత, అరుణ, రోజారాణి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు

భూపాలపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త

బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రతి రోజు సమావేశాలు, సమీక్షలతో బిజీగా ఉండే మహిళా ఉద్యోగులు బతుకమ్మను పేర్చి ఆట, పాటలతో సంతోషాల మధ్య సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జడ్పీ సీఈఓ శోభారాణి, డిఆర్‌డిఓ పిడి పురుషోత్తం, సీపీఓ సామ్యూల్, బిసి వెల్ఫేర్ అధికారి శైలజ తదితరులు పాల్గొన్నారు.



## రావణ వదా అపాలి

కాటారం, అక్టోబర్ 01, ప్రభాతవార్త



పుక్కిడి పురాణాలు శాస్త్రీయమైనవి కావు కాబట్టి ప్రతి దసరా రోజు నిర్వహించే రావణ వదా కార్యక్రమంను నిర్వహించరాదని మాలబేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, భూపాలపల్లి జిల్లా తెలంగాణ రిపబ్లిక్ పార్టీ జిల్లా అద్యక్షుడు పొనగంటి మదుకర్, మాలబేరి జిల్లా నాయకుడు దాసరి రమేష్ డిమాండ్ చేశారు. ఈనెల 5న నిర్వహించే రావణ వధా కార్యక్రమంను నిలిపివేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో నాయకులు ప్రసాద్, ఏలుక లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మొట్టమొదటిసారిగా నర్సంపేటలో కళ్యాణ బతుకమ్మ వేడుకలు

**ఘనంగా కళ్యాణ బతుకమ్మ వేడుకలు**

**700 మందికి 7కోట్ల కళ్యాణలక్ష్మి**

**చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే పెద్ది**

నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కళ్యాణ బతుకమ్మ వేడుకలు మన నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహించుకోవడం అనేది చాలా గొప్ప విషయమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. కళ్యాణ బతుకమ్మ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే 7కోట్ల రూపాయలను 700ల మంది కళ్యాలక్ష్మి లబ్దిదారులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివరుల్యాలు కేసిఆర్ నియోజకవర్గంలో కొత్తగా పెళ్లిళ్లయిన ఆడబిడ్డలందరినీ ఆహా ్వనించి కళ్యాలక్ష్మి ద్వారా లక్ష రూపాయలు పంపిణి నిర్వహించుకోవడం దేశానికే ఆదర్శమన్నారు. భవిష్యత్‌లో తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలలో కళ్యాణ బతుకమ్మకు ఒక రోజు ప్రత్యేకంగా ఉంటుందని అది ఈ రోజే ప్రారంభమైందని ఇది ఆడవారికి వారసత్వంగా కొనసాగుతుందని కోరుకుంటున్నానన్నారు. ఇప్పటి వరకు నర్సంపేట నియోజకవర్గంలో 10వేల పైచిలుకు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలందరికి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్‌చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్, నియోజకవర్గ మహిళా జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల నాయకురాల్లు, సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## బతుకమ్మ దసరా పండుగలు ప్రశాంత వాతవారణంలో జరుపుకోవాలి

నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త



బతుమ్మ, దసరా పర్వదిన వేడుకల్లో ఎలాంటి అల్లర్లు, తగాదాలు, ఆసాంఘీక కార్యక్రమాలు నెలకొనకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని సిఐ పులిరమేష్‌గౌడ్ అన్నారు. సద్దుల పండుగ రోజున స్త్రీలు ప్రత్యేకంగా పాల్గొంటారని వారిని గౌరవించే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని మహిళలు తప్ప పురుషులు ఆటపాటల మధ్య ఉండరాదని తెలియజేశారు. దసరా పండుగ రోజు జమ్మిచెట్టు పూజా, బొడ్రాయి, పూజల క్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ సిఐ పులి రమేష్‌గౌడ్ తెలిపారు.

## గిరిజనులకు రిజర్వేషన్ పెంపుపై హర్షం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్‌లు 10 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో పట్ల దుమ్ముగూడెం మండలంలోని పలువురు ఎస్టీ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. దుమ్ముగూడెం మండలం ఎంపీపీ కార్యాలయంలో శనివారం జరిగిన గిరిజన ప్రజాప్రతినిధుల సమావేశంలో ఎంపీపీ రేసులక్ష్మీ మాట్లాడుతూ .. గత మూడు సంవత్సరాల క్రితమే రిజర్వేషన్‌లు పెంచాలని, తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికి కేంద్ర ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్‌ల పెంపుపై జీవో విడుదల చేశారని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి గిరిజనుల ప్రేమ అభిమానం చాటినట్లు అయ్యిందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, తెరాస మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, మహిళా ప్రజాప్రతినిధులు సోడి జ్యోతి, తునికి సీత, పూజారి కృష్ణవేణి, తెల్లం వరలక్ష్మి, మిడియం జయ,జుంజురి లక్ష్మి, నూపా సుమిత్ర, టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు జుంజురి జైసింహా, కొత్తూరు సీతారామారావు, పిలకా నాగేందర్‌రెడ్డి, పలువురు గిరిజన, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కోడి చంటిబాబు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కోడి చంటిబాబును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి నివాసం హైద్రాబాద్‌లో ఈ మేరకు కోడి చంటిబాబుకు నియామకపత్రాన్ని అందించారు. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశాలతో ఈ నియామకాన్ని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కమిటీ చేపట్టింది. ఈ సందర్బంగా నూతనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కోడి చంటిబాబు విలేకర్లతో మాట్లాడుతూ .. ఏజెన్సీలోని ఆదివాసీ యువకుడికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గౌరవించిందని దుమ్ముగూడెం మండలంలో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు తెల్లం నరేష్, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారు

**- కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది**

**- ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్థన్**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల రక్తంతో కూడిన చెమట చుక్కల ఫలితంగా పోగు చేసుకుంటున్న కోట్లాది రూపాయల



సెస్‌ను నిర్మాణ రంగ కార్మికులకు ఖర్చు చేయకుండా కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం సహకరిస్తుందని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగిన ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన మహాసభను ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 సంవత్సరంలో ఐఎఫ్‌టియు, ఇతర కార్మిక సంఘాలు పోరాడిన ఫలితంగా చట్టాలు వచ్చాయని అమలుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయకుండా నిర్వీర్యం చేస్తునాయన్నారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల పట్ల కేసీఆర్ సంపూర్ణ మద్దతు తెలియచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హలావత్ లింగ్యా నాయక్, కోటేష్, జబ్బార్, ఉప్పలయ్య, లక్ష్మయ్య, కృష్ణ, చంద్రమౌళి, ఐలయ్య, యాకయ్య, సైదులు, వెంకన్న, రమేష్, హుస్సేన్,పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల కమిటీల ఎన్నిక

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని మహబూబాబాద్ యూత్ కాంగ్రెస్ జిల్లా



అధ్యక్షులు కంకర అయ్యప్పరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భరత్‌చందర్ రెడ్డి నివాసంలో నియోజకవర్గంలోని మహబూబాబాద్ పట్టణాధ్యక్షులుగా పుప్పాల కమలేందర్, మండలాధ్యక్షులుగా గిద్దెల సురేష్, గూడూరు మండలాధ్యక్షులుగా బొల్లికొండ మధు, నెల్లికుదురు మండలాధ్యక్షులుగా గోగుల అశోక్‌తో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల నరేష్ రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఉపాధ్య క్షులుగా ఇస్లావత్ సుధాకర్, గాడిగోని నరేష్, కురవి మండలాధ్యక్షులుగా బాసరబోయిన శ్రీను, డోర్నకల్ మండలాధ్యక్షులుగా గుగులోతు హుస్సేన్, చిన్నగూడూరు మండలాధ్యక్షులుగా దుండి వెంకన్న, నర్సింహుల పేట చిర్రా సతీష్, దంతాలపల్లి బెల్లం సంపత్, మరిపెడ దాగుల అనిల్, మరిపెడ పట్టణాధ్యక్షులు కుడితి నర్సింహారెడ్డి, డోర్నకల్ పట్టణాధ్యక్షులు కుడితి రాంకోటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, డా॥ మురళీనాయక్, ప్రసాద్, రజనీకాంత్, శ్రావణ్, కంకాల బీరయ్య, సాయితేజ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రిజర్వేషన్ 10 శాతం పెంపు

*కురవి, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు రిజర్వేషన్‌లో 10 శాతం పెంపు పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని దేవస్థాన సెంటర్ వద్ద తెలుగుతల్లి విగ్రహం ముందు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం టీఆర్ఎస్ మండలాధ్యక్షులు తోట లాలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు రిజర్వేషన్ 6 శాతం నుండి 10 శాతం పెంపుతో అసెంబ్లీలో జీవో 33ను విడుదల చేయడం పట్ల గిరిజన జీవితాల్లో నూతన అధ్యాయం లిఖితమైందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశుసంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవితలు గిరిజన రిజర్వేషన్ 10 శాతం పెంపు పట్ల కేసీఆర్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి, వీరన్న, విజయ్, కురవ ఆలయ చైర్మన్ బాదావత్ రామునాయక్, ఎంపీపి దొంగరి నర్సయ్య, ఎంపీటీ సి చిన్నం భాస్కర్, సీరోలు ఎంపీటీసీ బోజ్యానాయక్, వీరన్న, తుకారాం నాయక్, నాయకులు, పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు

**- పార్టీలో కోవర్టు రాజకీయాలు చేసే వ్యక్తులకు పదవులు**

*బయ్యారం, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

గత అనేక సంవత్సరాలుగా టీఆర్ఎస్ పార్టీలో ఎన్నో కష్టాలు అనుభవించి పార్టీ బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తున్న వ్యక్తులను



కాదని ఇతర పార్టీలో పనిచేస్తున్న వ్యక్తులకు రైతు సమన్యాయ కమిటీ కోఆర్డినేటర్లుగా గ్రామ స్థాయిలో పదవులు ఇస్తూ మండలంలో గ్రూపు రాజకీయాలను ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ప్రోత్సహిస్తున్నారని టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో నాయకులు మాట్లాడుతూ పార్టీ నాయకులకు సర్పంచులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒకరిద్దరు సలహాల మేరకు ఒంటెద్దు పోకడలతో కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారికి పదవులు కట్టబెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే హరిప్రియ తీసుకునే తప్పుడు నిర్ణయాల వలన మండలంలో టీఆర్ఎస్ పార్టీ జెండా మోసే కార్యకర్తలు దూరమవుతున్నారని, ఎమ్మెల్యే హరిప్రియ, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ హరిసింగ్ నాయక్ తీసుకునే ఏకపక్ష నిర్ణయాలతో ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఇలాగే కొనసాగితే జిల్లా పార్టీకి, ముఖ్యమంత్రికి విన్నవించుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాసమల్ల నాగేశ్వరరావు, ఎంపీటీసి సోమేష్, ప్రవీణ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పొయినాలబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచులు చింతా వెంకటరమణ, పద్మ, రాజు, ఎంపీటీసీలు, తమ్మిశెట్టి కుమారి, అన్నపూర్ణ రాకేష్, కోఆప్షన్ సభ్యులు, ఉపసర్పంచులు, కవిత, రమేష్, వీరాస్వామి, వెంకన్న, వెంకటపతి, లింగయ్య, మల్సూర్, వెంకన్న, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం కేసీఆర్

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు**

*మరిపెడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

గిరిజనుల ఆరాధ్య దైవం ముఖ్యమంత్రి కేసీఆర్ అని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. శనివారం రాష్ట్రంలోని గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం మున్సిపాలిటీ కేంద్రం నందు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని గొప్ప ఉద్యమకారుడని కొని యాడారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి గుగులోతు అరుణారాంబాబు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూర కుమారి, మాజీ ఎంపీపి గుగులోతు వెంకన్న, వైస్ ఎంపీపి గాదె అశోక్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# వీఆర్ఏల సమ్మెకు తహశీల్దార్ సాయం

*చిన్నగూడూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

గత కొన్ని రోజుల నుండి వీఆర్ఏలు తమ సమస్యల పరిష్కారం కొరకు



జిల్లా వ్యాప్తంగా అన్ని తహశీల్దార్ కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న వీఆర్ఏలకు తహశీల్దార్ రామకృష్ణ వరప్రసాద్ 25 కేజీల చొప్పున 8 బస్తాల బియ్యాన్ని అందించారు. అందుకు వీఆర్ఏలు తహశీల్దాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకన్న, జూనియర్ అసిస్టెంట్, వీఆర్ఏలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- అదనపు ఎస్సై మధుబాబు**

*కురవి, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

యువత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అదనపు ఎస్సై



మధుబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దేవస్థాన సెంటర్లో యువతకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువతకు దైనందిన కార్యక్రమంలో సెల్‌ఫోన్ ఒక భాగమైందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు కొన్ని యాప్‌ల ద్వారా లింకులను పంపి సమాచారాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కావున యువత, గ్రామ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది లక్ష్మణ్, యాకన్న, యువకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ నిర్ణయం అభినందనీయం

**- టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాం**

*తొర్రూరు, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం అభినందనీయమని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాం అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో బస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనులకు పది శాతం కల్పిస్తానని ఇచ్చిన హామీ జీవోను విడుదల చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షులు జాటోత్ స్వామి నాయక్, కిషన్ నాయక్, జెడ్పీటీసి మంగళంపల్లి శ్రీనివాస్, ఎంపీపి చిన్న అంజయ్య, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు సోమేశ్వరరావు, శ్రీనివాసరావు, కాలునాయక్, సురేష్, రమేష్, సోమ్లా నాయక్, బిక్కునాయక్, తదితరులు పాల్గొన్నారు.



## యువత ఓటు హక్కును వినియోగించాలి

పెద్దవంగర,అక్టోబర్ 01,ప్రభాతవార్త

యువత తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని తహశీల్దార్ రమేష్‌బాబు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని రామచంద్రుతండ గ్రామంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జాతీయ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం 100 సంవత్సరాలకు పెబడిన ఓటరుకు సన్మానించే కార్యక్రమంలో భాగంగా జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మాయిసుధిర్‌బాబు,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్ర్య శర్మలతో కలసి స్థానిక వృద్ధురాలు బానోతు మాజీ (102)కి శాలువాతో ఘనంగా సన్మానించి జాతీయ ఎన్నికల సంఘం వారి శుభాకాంక్షల పత్రాన్ని అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులను చులకన చేయోద్దని,వారి సంరక్షన బాధ్యత పిల్లలదేనని తెలిపారు.పిల్లల ఉన్నతికి తల్లిదండ్రులు ఎంతగానో శ్రమిస్తారన్నారు.యువత తమ ఓటును తప్పనిసరిగా వేసి నిష్పక్షపాతంగా ఎన్నికల్లో పాల్గోని ప్రజాస్వామ్య విజయానికి పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ చిలుకమ్మహెమానినాయక్,డిటి గణేష్,ఆర్‌ఐ లష్కర్,నాయకులు శ్రీరాం సుధీర్‌బాబు, దశరత్ నాయక్,సోమన్ననాయక్, దూమనాయక్, దస్రునాయక్, సక్రునాయక్,సుమన్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.



## గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పథకాలు

పెద్దవంగర,అక్టోబర్ 01,ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా అనేక పథకాలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మాయి,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్ర్య శర్మలు అన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహాయసహకారంతో శనివారం మండల కేంద్రంలోని రామచంద్రు తండా గ్రామ పంచాయితీ కార్యాలయ అవరణలో జడ్పిటిసి నిధుల నుండి సెంటర్ లైటింగ్ సిస్టంమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య పాలనలో రాత్రి వేళల్లో గ్రామాలకు వెళ్లాలంటే ఒళ్ళు జలధరించేదని,చిమ్మని చీకట్లో ఇంటి నుంచి బయటికు రావలన్నా ఇబ్బందులు పడేవారన్నారు.కానీ స్వరాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు.పట్టణాలకు తీసిపోకుండా గ్రామాలు సైతం అభివృద్ధి చెందుతున్నయన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ చిలుకమ్మహెమానినాయక్,తహశీల్దార్ రమేష్‌బాబు,డిటి గణేష్,ఆర్‌ఐ లష్కర్,నాయకులు శ్రీరాం సుధీర్‌బాబు, దశరత్ నాయక్,సోమన్ననాయక్, దూమనాయక్, దస్రునాయక్,సక్రునాయక్,సుమన్ నాయక్ పాల్గోన్నారు.



## ఘనంగా ప్రెషర్సుడే దినోత్సవం

నెల్లికుదురు,అక్టోబర్ 1,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు బతుకమ్మ ఆటలాడుతూ డాన్సులతో స్వాగతం పలుకుతూ నూతన విద్యార్థులతో కలిసి శనివారం ఘనంగాప్రెషర్సుడే దినోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం విద్యార్థులను ఉదే్దశించి మాట్లాడుతూ...విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ కళాశాలకు,అటు వారివారి తల్లితండ్రులకు మంచిపేరు తీసుకొచి్చ,జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగాలని అకాంక్షిస్తునా్నమన్నారు.కార్యక్రమంలో బాగంగా ఎస్వీఎస్ విద్యాసంస్థల అదినేత జాటోతు హుస్సేన్‌నాయక్ విద్యార్థులకు క్రికెట్‌కిట్‌ను అందచేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు ప్రకాష్‌బాబు,దుపాటి శ్రీనివాస్,మహేందర్,కూన సతీష్,షెక్ సమీనా, యాకన్న,సుభాష్,అనీల్,స్పందన,భోదనేతర సిబ్బంది ప్రదీఫ్,బొనగిరి గౌరీశంకర్,కెక్కర్ల లక్ష్మన్,మంగమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మీ అలంకరణలో అమ్మవారు

జనగామ, అక్టోబరు 1, ప్రభాతవార్త:

జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక శ్రీ ఉప్పలమ్మ సహిత ఆంజనేయ స్వామి దేవాలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా శనివారం అమ్మవారికి మహాలక్ష్మి అమ్మవారిగా అలంకరణతో భక్తులకుదర్శనం ఇవ్వడం జరిగింది. దేవాలయ పూజారి వారణాసి పవన్ శర్మ ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్ర ామంలో కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, ఆరుట్ల శోభ అనంతరెడ్డి, మార్గంరవి, ఓరుగంటి ఆంజనేయులు, చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, గట్టు దామోదర్, సోమ సందీప్, కలకుంట్ల శ్రీనివాస్, చెంచారపు ప్రతాప్‌రెడ్డి, మైలారపు సంపత్, ఓరుగంటి శ్రీనివాస్ స్వామి, నర్సమ్మ పాల్గొన్నారు.



## మహాలక్ష్మీ దేవీ అవతారంలో అమ్మవారు దర్శనం

పాలకుర్తి, అక్టోబరు 1, ప్రభాతవార్త:

శ్రీదేవి శరన్నవరారతి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ఆరవ రోజు శ్రీమహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం మండలకేంద్రంలో గౌడకాలనీలో అమ్మవారి అత్యంత ప్రీతికరమైన చండీ హోమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మండలకేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలలో దుర్గామాత ఉత్సవ కమిటీలు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు.



## అర్హులందరికి ఆసరా పెన్షన్లు

బచ్చన్నపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ అర్హులందరికి కొత్త పాతవి పెన్షన్లు ఇస్తున్నారని సర్పంచ్ మేకల కవితరాజు అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు ఆసరాపెన్షన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవితరాజు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేయడమే కేసీఆర్ లక్ష్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన చరిత్ర సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.చక్రధర్, ఉపసర్పంచ్ బైరగోని దామోదర్, వార్డుసభ్యులు రంగు అరుణ, బెల్లంకొండ శ్వేత, మధుసూదన్‌రెడ్డి, ఆశీర్వాదం, శ్రీనివాస్‌రెడ్డి, సుమలత, రజిత, కారోబార్‌నాగయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ఆసరా లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## విఆర్ఏలకు ఆర్థిక సహాయం అందజేత

పెద్దవంగర,అక్టోబర్ 01,ప్రభాతవార్త

మండల కేంద్రంలో తహాశీల్ధార్ కార్యలయం ఎదురుగా 69 రోజులుగా



సమ్మె చేస్తున్న విఆర్ఏలకు తహాశీల్ధార్ రమేష్‌బాబు,కార్యలయ సిబ్బందులతో కలసి దసరా పండుగ సందర్భంగా రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్ధార్ గణేష్,ఆర్ఐ లష్కర్‌నాయక్,జూనియర్ అసిస్టేంట్ శ్రీష,స్వరూప తదితరులు ఉన్నారు.

## ఆదర్శరెడ్డి యూత్ నూతన కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:

ఆదర్శరెడ్డి యూత్ పరపతిసంఘం బచ్చన్నపేట నూతన అధ్యక్షుడిని, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా లక్కిరెడ్డి



శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పందిపెల్లిరాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల రాజిరెడ్డి, కోశాధికారి అట్ల సందీప్‌రెడ్డి, సహాయ కార్యదర్శి లక్కిరెడ్డి చంద్రారెడ్డి, గౌరవ అధయక్షులు నర్ర కరుణాకర్‌రెడ్డిలతోపాటు కమిటీ సహాయ సభ్యులుగా గొట్ట కరుణాకర్, కవ్వం రాజిరెడ్డి, నర్ర రాజిరెడ్డి, వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, పడగాల కరుణాకర్‌రెడ్డి, లక్కిరెడ్డి మల్లారెడ్డిలను సభ్యులందరూ కలిసి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభ్యులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## కురుమ కులస్తులకు కురుమ బంధు ప్రకటించాలి

బచ్చన్నపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:

ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన కురుమ కులస్తులకు కురుమబంధు ప్రకటించాలని మండలంలోని తమ్మడపల్లి కురుమసంఘం నాయకులు మేకల రమేష్ కురుమ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. శనివారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ కురుమలు గొర్రెల పెంపకమే ప్రధాన వృత్తిగా సంచార జాతులుగా జీవనం కొనసాగిస్తూ ఆర్థికంగా వెనుకబడిన వర్గంగా ఉన్నారన్నారు. మొదటి విడత సబ్సిడీ గొర్రెలు కొంతమందికి వచ్చాయని, రెండోవిడతలో డీడీలు కట్టించుకున్నప్పటికీ ఇప్పటివరకు గొర్రెల పథకం అందలేదన్నారు. కురమబంధు ప్రకటించి ఇంటికి పదిలక్షలు ఇచ్చికు రుమలు ఆర్థికంగా బలపడేలా సీఎంకేసీఆర్ కృషి చేయాలని క ు ం ు వ ు న ం ఎ ు ం ద్వారా ప్రభుత్వానిన కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో కురుమసంఘం నాయకులు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కబడ్డీ క్రీడోత్సవాలు ప్రారంభించిన ఎస్ఐ

గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం గ్రామంలో అక్కడి చైతన్య యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ క్రీడోత్సవాలను గూడూరు ఎస్ఐ



సతీష్‌గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతను ఆరోగ్యకర వాతావరణంలో ఉంచుతాయన్నారు. పరస్పర స్నేహ భావం పెంపొందుతుందన్నారు. క్రీడా స్ఫూర్తితో వ్యవహరిస్తూ క్రీడోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎస్ఐ క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడోత్సవాలలో వివిధ గ్రామాల నుండి 14 టీంలు పాల్గొంటున్నట్లు నిరా ్వహకులు తెలిపారు. క్రీడల ప్రారంభ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్‌చైర్మన్ మన్మోహన్‌రెడ్డి, ప్రైవేటు ఉద్యోగుల సంఘం నాయకుడు యశ్‌పాల్‌రెడ్డి, సర్పంచ్ భర్త డిఎస్ రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

## తహసిల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుక

గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

గూడూరు తహసిల్ కార్యాలయంలో శనివారం బతుకమ్మ వేడుకలను



నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో తయారు చేసిన భారీ బతుకమ్మను కార్యాలయ ప్రాంగణంలో పెట్టి బతుకమ్మ పాటలతో నృత్యాలు చేసారు. బతుకమ్మ సంబురాలలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ఈ వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో శనివారం తహసిల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుక నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను వాగులో నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ విజయలక్ష్మి, సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, ఐకెపి ఎపిఎం రవీందర్, సిసిలు, సిఎలు, రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

## బ్యాంక్ మేనేజర్‌కు ఆదివాసీ ఉద్యోగుల సన్మానం

గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ తన సిబ్బందితో కలిసి సందర్శించి గిరిజనులకు అవగాహన కలిగించడం పట్ల ఆదివాసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు శనివారం సంఘ ప్రతినిధులు బ్యాంకుకు వెళ్లి మేనేజర్‌కు అభినందనలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. రహదారి సౌకర్యం కూడా సక్రమంగా లేని ఒక మారుమూల గ్రామానికి ఇబ్బందులు పడుతూ కూడా సిబ్బందితో వెళ్లి తమ బ్యాంకు సేవల గురించి వారికి వివరించడం, రుణ సహాయం అందించేందుకు ముందుకు రావడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని సంఘ ప్రతినిధులు మేనేజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగులు ముయ్యబోయిన వెంకన్న, బత్తుల శ్రీనివాస్, పెనుక ప్రభాకర్, అయిలబోయిన వీరయ్య, ఊకె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

గిరిజనుల రిజర్వేషన్ల పెంపు విశయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ జిఓ జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని గుండెంగ



గ్రామంలో శనివారం సిఎం కెసిఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో గతంలో 6 శాతంగా ఉన్న రిజర్వేషన్‌ను 10 శాతానికి పెంచడం గిరిజనుల పట్ల కెసిఆర్‌కు ఉన్న ప్రేమను స్పష్టం చేస్తుందని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు బోడ కిషన్‌నాయక్ అన్నారు. గుండెంగ గ్రామంలో ఆయన ఆధ్వర్యంలోనే పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంసింగ్‌తండా సర్పంచ్ మంగీలాల్, మాజీ సర్పంచ్ చీకటి శ్రీనివాస్, చీకటి వీరన్న, ఉపసర్పంచ్ కందిక స్వామి, మద్యా తదితరులు పాల్గొన్నారు.

## బొద్దుగొండ వద్ద కారు బోల్తా

గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని బొద్దుగొండ వద్ద జాతీయ రహదారిపై కారు బోల్తా కొట్టిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. భ ద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం



నుండి కాజిపేటకు కారులో వెళుతున్న సింగరేణి ఉద్యోగి తన భార్య, చిన్నారి కూతురుతో పాటు పెను ప్రమాదం నుండి బయట పడ్డారు. గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై కొంతమేర పనులు నిలిచిపోయి గోతులమయంగా తాయరైన చోటనే ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. వేగంగా వస్తున్న కారును గోతుల మయమైన రోడ్డు వద్ద ఒక్కసారిగా కంట్రోల్ చేయలేని పరిస్థితిలో కారు పక్కనున్న పొలాల్లోకి బోల్తా కొట్టినట్లు తెలిపారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టిన గ్రామస్తులు కారులో ఉన్న వారిని బయటకు తీసారు. స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడిన ఈ ముగ్గురిని అక్కడి గ్రామపంచాయతి ఉద్యోగి మొయినొద్దీన్ తన వాహనంలో కొత్తగూడెం తలించారు.

## దళితులపై దాడులు అరికట్టాలి

గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. సత్యశోధక్ సమాజ్ 149వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గోవిందాపురంలో శుక్రవారం రాత్రి ఎన్డీ సబ్‌డివిజనల్ కమిటీ ఆధ్వర ్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు కావస్తున్నా దేశంలో, రాష్ట్రంలో దళితులపై దాడులు ఆగడం లేదన్నారు. మతోన్మాదం, కులోన్మాదం అంతరించి పోవాలంటే అణగారిన వర్గాలన్నీ ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలన్నారు. దళితులందరికీ దళితబంధు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు దొంతోజు ఉపేంద్రాచారి, వెంకన్న, ఉప్పలయ్య, శ్రీను, జగత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## గిరిజన రిజర్వేషన్ పెంపుపై సంబురాలు

కేసముద్రం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

రాష్ట ్రంలో గిరిజనులకు రిజర్వేషన్‌ను 10 శాతంకు పెంచుతూ తెలంగాణా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని టిఆర్‌ఎస్‌పార్టీ మండల సోషల్‌మీడియా విభాగం అధ్యక్షుడు తరుణ్‌నాయక్ హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు ఆయన ఆధ్వర్యంలో గిరిజనులు శుక్రవారం కేసముద్రంలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తరుణ్‌నాయక్ మాట్లాడుతూ గతనెల 17న జరిగిన గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రకటించిన విధంగా సిఎం కెసిఆర్ ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా జిఓ విడుదల చేయడం పట్ల గిరిజనలోకం ఆనందం వ్యక్తం చేస్తున్నదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉంచి పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. గిరిజనుల రిజర్వేషన్ పెంపు బిల్లుకు కేంద్రం ఆమోదం తెలుపకపోవడం శోచనీయమన్నారు. గిరిజనుల అభివృద్ధిని ధృష్టిలో పెట్టుకొని సానుకూలంగా స్పందించిన సిఎం కెసిఆర్‌కు గిరిజనజాతి రుణపడి ఉంటుందన్నారు.

## జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుక

కేసముద్రం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

బతుకమ్మ సంబురాల్లో భాగంగా ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ వేడుకను కేసము ద్రం జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహి



ంచారు. కళాశాల విద్యార్థినులు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకురాగా వాటిని ప్రాంగణంలో ఉంచి బతుకమ్మ పాటలతో నృత్యాలు చేసారు. ఆట పాటలతో ఉత్సాహంగా సంబురాలు జరుపుకున్నారు. వృక్షశాస్త్రం అధ్యాపకురాలు జ్యోతి బతుకమ్మ ఉత్సవాల గురించి విద్యార్థులకు వివరించారు. తెలంగాణ సంస్కృతి సాం ప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ అన్నారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్, ఎన్ఎస్ఎస్ పిఓ క్రిష్ణప్రసాద్, అధ్యాపకులు జో ్యతి, గిరి, రమేష్‌బాబు, సంతోష్, కొమ్మాలు, వీరన్న, ప్రసాద్, బాలకృష్ణ, రాజు, రాజశేఖర్, మధు, అధ్యాపకేతర సిబ్బంది లీల, నరేష్, వాహబ్, తాజుద్దీన్, వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు

గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం దుర్గామాత మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గూడూరులోని సనాతన శివాలయం, షిరిడి సాయి బాబా మందిరం, ప్రధాన రహదారిపై బేకరి వద్ద నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మ వారిని లక్ష్మీదేవిగా అలం కరించి పూజలు చేసారు. నైవేద్యాలు సమరి ్పంచి మంగళహారతులు పట్టారు. మండలంలోని తీగలవేణి గ్రామంలో కూడా అక్కడి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో అమ ్మవారికి ప్రత్యే ్యక పూజలు నిర్వహించారు.



# వృద్ధుల భాగస్వామ్యంతోనే సమాజాభివృద్ధి




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** సమాజాభివృద్ధిలో వయోవృద్ధులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పిలుపునిచ్చారు. శనివారం జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న విజయఫంక్షన్‌హాల్‌లో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల వేడుకలను జిల్లా మహిళా శిశుసంక్షేమం దివ్యాంగుల సంక్షేమం వయోవృద్ధుల సంక్షేమంశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలను పురస్కరించుకుని కొలిపాక బాలయ్య రచించిన పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా వయోవృద్ధులు మారాలని పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. రోజువారి దినచర్యలో భాగంగా వయోవృద్ధులు ఖాళీగా కూర్చోరాదని చేతనైనంత వరకు ఏదో ఒక పనిచేస్తూ సమాజంలో భాగస్వాములు కావాలన్నారు. మారుతున్న సమాజం జీవన విధానాలు మానవ సంబంధాలను దూరం చేస్తున్నాయని అందుకు మార్పులే ప్రధాన కారణమన్నారు. స్వయం సమృద్ధి సాధించేందుకు వయోవృద్ధులు ఏదో ఒక వ్యాపకం పెట్టుకుని రాణించాలని ఆస్తులు చివరి దశవరకు పంపకాలు చేయరాదన్నారు. వయోవృద్ధుల సంక్షేమంకోసం తొలిసారిగా 2007సంవత్సరంలో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని 2011సంవత్సరంలో చట్టంగా రూపొందిందన్నారు. 2016 నుంచి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఉత్తర్వులుజారీ చేయబడ్డాయన్నారు. పిల్లలు తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా కొలిపాక బాలయ్య రచించిన పుస్తకంలోని పలు అంశాలను సభదృష్టికి తీసుకవచ్చారు. టీవీ సీరియల్స్ కుటుంబాల మధ్య అంతరాలను పెంచుతున్నాయన్నారు. వయోవృద్ధుల సమావేశ వేదిక కొరకు కృషిచేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వయోవృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తే 14567 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జిల్లా మహిళ శిశు సంక్షేమ దివ్యాంగుల సంక్షేమం వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారిని జయంతి, వైద్యాధికారి మహేందర్, ఉద్యాన అధికారి లత, పౌరసరఫరాల అధికారి రోజారాణి, సివిల్‌సప్లయ్ జనరల్ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వయోవృద్ధుల అసోసియేషన్ అధ్యక్షులు రామస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, సఖిసెంటర్ ప్రతినిధి రేణుక, వయోవృద్ధులు పాల్గొన్నారు.

# 'ఆరోగ్య తెలంగాణే' ప్రభుత్వం లక్ష్యం

## నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందిస్తన్న టీఎస్. ప్రభుత్వం

### మంత్రి సత్యవతి రాథోడ్



**ఏటూరు నాగారం, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని, నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో తెలంగాణ ప్రభుత్వం వైద్య సేవలందిస్తుందని రాష్ట్ర గిరిజన స్త్రీ, శిశు సంక్షేమశాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మండల కేంద్రంలో రూ. 7 కోట్లు నిధులతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా, శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం మరియు ఉచిత డయాలసిస్ సెంటర్‌ను మంత్రి సత్యవతి రాథోడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో 3 ఆపరేషన్ థియేటర్‌లు, ప్రసూతి గదులు, ల్యాబ్‌లు, ఇంకుబేటర్స్, ఓపీ సేవలకు ప్రత్యేక గదులు, మూడు డయాలసిస్ మిషన్‌లు తదితర పరికరాలు కార్పొరేట్ స్థాయి వైద్యశాలను మరిపించేవిధంగా ఉన్నాయి. మారుమూల గిరిజన ప్రాంతంలో ఇటువంటి వైద్య సేవలు అం దుబాటులోకి రావడం చాలా సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నేతృత్వంలో ములుగు జిల్లాను హెల్త్ ప్రొఫైల్ ప్రపాజెక్టు కింద ఎ ంపిక చేసి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. దీంతో జిల్లా ప్రజలకు అ త్యవసర సమయంలో వైద్య సేవలందించడం శులభతరమవుతుందన్నారు. గోదావరి వరదల సమయంలో జూలై 17న ముఖ్యమంత్రి కేసీఆర్ ఏటూర్‌నాగారం పర్యటించిన సమయంలో ఐటీడీఏలో జరిరగిన సమీక్షా సమావేశంలో జడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం ఏటూర్‌నాగారానికి డయాలసిస్ సెంటర్ మంజూరు చేయాలని సీఎం సీఎంని కోరగా వెంటనే మంజూరు చేశారని, అతి కొద్ది కాలంలోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్ర కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఏటూర్‌నాగారం మరియు లోతట్టు గ్రామాల ప్రజల ఆకాంక్ష మేరకు గోదావరి కరకట్ట నిర్మాణం మేరకు ములుగు జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక నిధులు మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్‌కు పలువురు వినతిపత్రాలు సమర్పించారు. ఏటూర్‌నాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు వెంకటాపూర్ మండలాలకు చవెందిన ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యాధికారులు దాదులు నిర్వహిస్తున్నారని, ఎన్నో ఏళ్లగా మారమూల గిరిజన ప్రాంతాలలో వైద్య వృత్తిని కొనసాగిస్తూ పేద ప్రజలకు ఎళ్ల వేలలా వైద్యం అ ందిస్తున్నామని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం ద్వారా ట్రైనింగ్ ఇప్పించి సర్టిపికెట్లు అ ందజేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. అలాగే ఏటూర్‌నాగారం బస్సు డిపో సాధన సమితి ఆధ్వర్యంలో ఏటూర్‌నాగారంలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ బస్సు డిపో సాధన సమితి అధ్యక్షులు పర్వతాల లాలయ్య, జాస్తి శ్రీకాంత్‌లు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్, ఐటీడీఏ పీఓ అంకిత్, డీఎం అండ్ హెచ్ఓ డా. అప్పయ్య, సామాజిక వైద్యశాల సూపరిండెంట్ డా. సురేష్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు డా. ప్రవీణ్ చంద్, ఏఎస్పీ అశోక్ కుమార్, సీఐ రాజు, ఎస్ఐ రమేష్, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, టీఆర్ఎస్ మంగపేట మండల అధ్యక్షులు కుదుముల లక్ష్మీ నారాయణ, గుడివాడ శ్రీహరి, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పూర్తి చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** ఈ నెల 3న జరుగబోయే సద్దుల బతుకమ్మ వేడుకలను అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని ఎన్టీఆర్ స్టేడియంలో మహిళలు పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకుంటారు. అందుకనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, ఆర్డీవో కొమురయ్య, జిల్లా



గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, విద్యుత్ శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో 54 శాతం బొగ్గు ఉత్పత్తి



### వర్షాల కారణంగా తగ్గిన ఉత్పత్తి

**భూపాలపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

గత సెప్టెంబర్ మాసంలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా భూపాలపల్లి ఏరియాలోని అండర్ గ్రౌండ్, ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి గణనీయంగా తగ్గుముఖం పట్టింది. గత నెలలో అత్యధికంగా వర్షాలు పడినందువలన ఉపరితల గనుల పని స్థలాల వద్ద నీరు చేరటం మూలంగా పూర్తి స్థాయిలో ఉత్పత్తి నిలిచింది. కేవలం భూగర్భ గనులలో మాత్రమే ఉత్పత్తి జరుగగా గత నెల ఉత్పత్తి శాతం 54గా నమోదయింది. భూపాలపల్లి ఏరియాలో కేటికే 1,5,6,8 అండర్ గ్రౌండ్ గనులతో పాటు కేటికే ఓసీపీ 02, 03 గనులుండగా సెప్టెంబర్ మాసంలో 3,75,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని లక్ష్యం కాగా 1,82,043 టన్నుల ఉత్పత్తిని చేయటం జరిగింది. ఇందులో కేటికే 1లో 27 వేల టన్నులకు 21598, కేటికే 5లో 34వేల టన్నులకు 17609, కేటికే 6లో 21 వేల టన్నులకు 13104, కేటికే 8లో సింగరేణి 17000కు 11528, ఆఫ్‌లోడ్ 26 వేలకు 3201 టన్నులకు ఉత్పత్తి చేయగా కేటికే ఓసీపీ02లో 75 వేల టన్నులకు 73429, ఓసీపీ 03లో 1,75,000కు 41306 టన్నులను సాధించటం జరిగింది. కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు ఆరు మాసాలలో 19,50,000 టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 11,30,954 టన్నుల ఉత్పత్తి చేశారు. అందులో కేటికే 1లో 1,60,000కు గాను 1,22,863, కేటికే 5లో 2,01,000కు 1,00,291, కేటికే 6లో 1,22,000కు 74,238, కేటికే 8లో సింగరేణి 1,00,000కు 81,287, ఆఫ్‌లోడ్ 1,52,000కు 12,038 టన్నుల ఉత్పత్తి చేశారు. ఇదిలా ఉండగా ఉపరితల గనులలో మట్టి తవ్వకం పనులు సైతం గత నెలలో కురిసిన వానల మూలంగా నిలిచిపోయాయి. గత నెలలో కేటికే ఓసీపీ 02లో 74, కేటికే ఓసీపీ 03లో 45 శాతం మాత్రమే చేపట్టగా, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు కేటికే ఓసీపీ 02లో 80, ఓసీపీ 03లో 54 శాతం మట్టి తవ్వకం పనులు జరిగాయి. ఇదిలా ఉండగా భూపాలపల్లి ఏరియాకు నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన జీఎం బళ్లారి శ్రీనివాసరావు గనులలో ఉత్పత్తి సామర్థ్యంను పెంచుటకు తగు చర్యలు చేపట్టారు. రోజు వారి ప్రణాళికలను రూపొందించటంతో పాటు క్షేత్ర స్థాయిలో కార్మికుల నుండి అధికారుల వరకు సమయపాలనతో పాటు ఉత్పత్తి మెరుగు పరచటం కోసం తగు సూచనలు, సలహాలను ఇవ్వటం జరిగింది. దీంతో గత కొన్ని రోజుల నుండి కొంత మేరకు ఆశించిన ఫలితాలు వస్తున్నాయి.

# ప్రభుత్వ కార్యాలయాల్లో కన్నుల పండుగగా బతుకమ్మ సంబురాలు

### ఉద్యోగులతో ఆడిపాడిన జెడ్పీ చైర్మన్ ఆంగోతు బిందు

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** గత నెల 25న ఎంగిలిపూలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రజాప్రతినిధులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు ఉద్యోగులతో కలిసి ఆటపాటలతో పలువురిని అలరింపచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ఆంధ్ర పాలనలో తెలంగాణ ప్రాంత సంస్కృతి సాంప్రదాయమైన బతుకమ్మ పండుగను కనుమరుగు చేశారన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సంస్కృతి పండుగలకు అధిక ప్రాధాన్యతలిస్తూ ప్రతి యేటా జరుపుకోవడం జరుగుతుందన్నారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో**

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డా॥ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



**ఆర్డీవో కార్యాలయంలో**

జిల్లాకేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ఆర్డీవో కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను రెవెన్యూ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, తహశీల్దార్ నాగభవాని, ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.